నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 8-11-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:77 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికి అందం

ఘనతర పట్టణమునకై
నినుపారెడి గతిన పట్టణీకరణ దినం
బును ప్రభుత జరుపవలయును
జనులెల్లరు తెలుసుకొనగ సత్కార్యములన్

(నవంబర్ 8 ప్రపంచ పట్టణీకరణ దినం)

-రాధశ్రీ
సెల్:9494481210

మరక

శ్వేతసౌధ పీఠానికి
చేరుకునే మళ్లీ ట్రంపు
కాగలడో లేదో మరి
కష్టజీవి ప్రగతి ఇంపు
ఆధిపత్య భావోద్రేక
అస్తిత్వం ఆడ గెలుపు
నియంతృత్వ పోకడైతే
నిజంగానే జగతి నలుపు

-వేల్పుల నారాయణ
9440433475

నేడు సీఎం రేవంత్ పాదయాత్ర..

హైదరాబాద్, నవంబర్ 7:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు (నవంబర్ 08) పుట్టినరోజు జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రేపు చేపట్టనున్న పాదయాత్ర సహా.. పలు కార్యక్రమాల షెడ్యూల్ విడుదలైంది. షెడ్యూల్‌తో పాటు పాదయాత్ర రూట్ మ్యాప్ గురించి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు.

రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా హెలికాప్టర్ లో ఉదయం 8:45 గంటలకు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చేరుకుంటారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం ప్రత్యేక పూజలు చేస్తారు. స్వామివారి దర్శనానంతరం ఉదయం 10 గంటలకు వీటీడీఏ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. ఆలయంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

అనంతరం.. మధ్యాహ్నం ఒంటి గంటకు వలిగొండ మండలం సంగెం గ్రామానికి సీఎం రేవంత్ రెడ్డి చేరుకుంటారు. "మూసీ పునరుజ్జీవ ప్రజా చైతన్య యాత్ర'' పేరుతో పాదయాత్ర ప్రారంభించనున్నారు.

అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు వలిగొండ మండలం సంగెం గ్రామానికి సీఎం రేవంత్‌రెడ్డి చేరుకుని? మూసీ పునరుజ్జీవ ప్రజా చైతన్య యాత్ర పేరుతో పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ యాత్రలో భాగంగా.. మూసీ నది వెంబడి పరివాహక ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తూ.. వారి బాధలు తెలుసుకుంటూ.. మూసీకి పునరుజ్జీవంపై భరోసా కల్పించనున్నారు.

ఈ క్రమంలో భీమ లింగం, ధర్మారెడ్డి కాల్వలను కూడా రేవంత్ రెడ్డి సందర్శించనున్నారు. అనంతరం మూసీ పరివాహక ప్రాంత రైతులతో రేవంత్ రెడ్డి సమావేశం కానున్నారు. రైతులను ఉద్దేశించి మాట్లాడతారు. రైతులతో సమావేశం అనంతరం తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు.

అన్ని రకాల వడ్లకు బోనస్ చెల్లించాలి : వేముల ప్రశాంత్‌రెడ్డి

నిజామాబాద్, నవంబర్ 7:అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ చెల్లించాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన వడ్లను ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకుంటున్న రైతుల వద్దకు వెళ్లి మాట్లాడారు. ప్రభుత్వమే క్వింటాలుకు రూ.2800 ధరతోపాటు అదనంగా రూ.500బోనస్ ఇచ్చి కొంటామంటుండగా, ప్రైవేటు వ్యాపారులకు ఎందుకు అమ్ముకుంటున్నారని రైతులను ప్రశ్నించారు. కల్లాల మీదికి వడ్లు తీసుకువచ్చి 20రోజులు గడుస్తోందని, ప్రభుత్వం బోనస్ ఇచ్చి వడ్లు కొంటుందన్న నమ్మకం లేక వ్యాపారులకు అమ్ముకుంటున్నామని రైతులు సమాధానం ఇచ్చారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ..కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం ఆలస్యమైనందున, ఇప్పటికే ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకున్న రైతులకు కూడా క్వింటాలుకు రూ.500బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల వడ్లకు రూ.500బోనస్ చెల్లించి కొనుగోళ్లు చేయాలన్నారు. దళారులకు అమ్ముకున్న వడ్లకు కూడా బోనస్ చెల్లించాలన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగానే అన్ని రకాల వడ్లకు బోనస్ చెల్లించాలన్నారు.

8న శ్రీశైలం వెళ్లనున్న ఏపీ సీఎం చంద్రబాబు

అమరావతి, నవంబర్ 7: శ్రీశైలం మహా క్షేత్రానికి శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీప్లేన్ ద్వారా చేరుకోనున్నారు. సీఎం రాక నేపథ్యంలో ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ పరిశీలించారు. అందులో భాగంగా రోప్ వే ఎంట్రీ , పాతాళ గంగ బోటింగ్, ఆలయ ప్రాంగణంతో పాటు పలు ప్రదేశాలను పరిశీలించారు. ఏర్పాట్లు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశీలనలో జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్‌తో పాటు ఏఎస్ఎల్ బృందం, ఈవో చంద్రశేఖర్ రెడ్డి, డీఎస్పీ రామాంజి నాయక్, సీఐ ప్రసాద్ రావు, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

సోయా పంట కొనడం లేదని.. పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్యాయత్నం

ఆదిలాబాద్, నవంబర్ 7:కాంగ్రెస్ పాలనలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. తాజాగా సోయా పంటకొనడం లేదని ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికిపాల్పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. ఆదిలాబాద్ జిల్లా బోథ్ వ్యవసాయ మార్కెట్ యార్డులో కుచులాపూర్‌కు చెందిన రైతు ఎడ్మల మోహన్ రెడ్డి దాదాపు 30 క్వింటాళ్ల సోయా పంటను నాలుగు రోజుల కిందట మార్కెట్ యార్డుకు తీసుకొచ్చారు.

బుధవారం కూడా కొనుగోలు చేపట్టకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు రోజులుగా తాను ఇక్కడే ఉండిపోవాల్సి వచ్చిందని, సోయా సంచులు చోరీకి గురైతే ఎవరు బాధ్యత వహిస్తారని ఏఎంసీ ఛైర్మన్ గంగారెడ్డితో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో తనవెంట తెచ్చుకున్న పురుగు మందు డబ్బా తీసి తాగేందుకు ప్రయత్నించారు. సహచర రైతులు అప్రమత్తమై వెంటనే అడ్డుకున్నారు.

తెలంగాణలో పలువురు డీఎస్పీ అధికారులు బదిలీ

హైదరాబాద్ నవంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణలో పలువురు డీఎస్పీ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు డీజీపీ ఇవాళ (గురువారం) ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం వెయిటింగ్‌లో ఉన్న అధికారి ఎస్ఆర్ దామోదర్ రెడ్డిని అంబర్‌పేట్ డీఎస్పీ, పీటీసీగా బదిలీ చేశారు. ప్రస్తుతం జగిత్యాల డీఎస్పీ, డీసీఆర్‌బీగా ఉన్న జీ మహేశ్ బాబుని కరీంనగర్ డీఎస్పీ, పీటీసీగా బదిలీ చేశారు. ఇక కరీంనగర్ డీఎస్పీ, పీటీసీగా ఉన్న బీ.రామానుజంను కాగజ్‌నగర్ ఎస్‌డీపీవోగా ట్రాన్స్‌ఫర్ చేశారు. కాగజ్‌నగర్ ఎస్‌డీపీవోగా ఉన్న ఏ.కరుణాకర్‌ను అసిఫాబాద్ ఎస్‌డీపీవోగా బదిలీ చేశారు.అసిఫాబాద్ ఎస్‌డీపీవోగా ఉన్న పీ.సదయ్యను బదిలీపై హైదరాబాద్‌లోని చీఫ్ ఆఫీస్‌లో రిపోర్ట్ చేయాలని డీజీపీ కోరారు. ప్రస్తుతం వనపర్తి డీఎస్పీ, డీసీఆర్‌బీగా ఉన్న కే.క్రిష్ణ కిశోర్‌ను తొర్రూర్ (మహబుబాబాద్) ఎస్‌డీపీఎ ోగా బదిలీ చేశారు. ఇక తొర్రూర్ ఎస్‌డీపీవోగా ఉన్న వీ సురేశ్‌ను హైదరాబాద్‌లోని చీఫ్ ఆఫీస్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.నిర్మల్ డీఎస్పీ, డీసీఆర్‌బీగా ఉన్న పీ.రవీందర్ రెడ్డిని ఖమ్మం ఏసీపీ, సీసీఆర్‌బీగా బదిలీ చేశారు. ఖమ్మం ఏసీపీ, సీసీఆర్‌బీగా ఉన్న డీ.ప్రసన్న కుమార్‌ను మెదక్ ఎస్‌డీపీవోగా ట్రాన్స్‌ఫర్ చేశారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు డీజీపీ ఉత్వర్వులు జారీ చేశారు. కొత్త పోస్టింగ్ ప్రదేశాల్లో తక్షణమే రిపోర్ట్ చేయాలని స్పష్టం చేశారు.

ప్రభుత్వ నిషేధిత గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి

- భద్రాచలం చెక్పోస్ట్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రికొత్తగూడెం, నవంబర్ 7 (నేటి నిజం ప్రతినిధి) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మత్తు పదార్థాల అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. భద్రాచలం బ్రిడ్జి వద్ద వాహన తనిఖీల కోసం ఏర్పాటుచేసిన చెక్పోస్ట్ ను గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ విధులలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. 24/7 ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని సూచించారు. అక్రమార్జనే ధ్యేయంగా కొంతమంది వ్యక్తులు గంజాయి అక్రమ రవాణా చేస్తూ యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారని అన్నారు. చెక్ పోస్ట్ లో విధులు నిర్వర్తించే అధికారులు సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒరిస్సా, ఛత్తీస్గడ్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలోని మారుమూల అటవీ ప్రాంతాల నుండి భద్రాచలం మీదుగా తెలంగాణలోకి ప్రవేశించకుండా నిషేధిత గంజాయి రవాణాను అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సీఐ సంజీవ్ కుమార్, ఎస్సై ఇన్స్పెక్టర్ నాగరాజు, భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్, ఎస్సై విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

పవన్‌తో హోం మంత్రి అనిత భేటి..

అమరావతి, నవంబర్ 7:డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనిత నేడు సమావేశమయ్యారు . ఇటీవల పవన్ సోషల్ మీడియాలో ప్రభుత్వ వ్యతిరేక పోస్టులు ? పోలీసుల రియాక్షన్‌పై పవన్ ఇటీవల అసహనం వ్యక్తం చేశారు. ఇలా పోలీసులు నిర్లక్ష్యంతో వ్యవరిస్తే . తాను హోంమంత్రి అవుతానని అన్నారు..తాను ఆ పదవి చేపడితే రాష్ట్రంలో పరిస్థితులు వేరేగా ఉంటాయని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలోనే నేడు రాష్ట్ర సచివాలయంలో పవన్ ను నేడు అనిత కలిశారు.

ఈ సందర్భంగా గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు , హోంశాఖ తీసుకుంటున్న చర్యలను పవన్ కు హోమ్ మినిస్టర్ వివరించారు.. దీని?కి స్పందించిన పవన్ కల్యాణ్ చిన్నారులు, మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలని అనితను కోరారు. ఆడబిడ్డలకు అన్యాయం చేసిన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించేలా గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. జన సంక్షేమం, శ్రేయస్సు కోసం ప్రతిక్షణం పరిశ్రమించే ప్రజా ప్రభుత్వంగా కూటమిని ముందుకు తీసుకెళ్లాలని హోమ్ మంత్రికి చెప్పారు పవన్ ..

పట్టపగలే రెచ్చిపోయిన చైన్ స్నాచర్స్

వరంగల్, నవంబర్ 7: జయశంకర్ జిల్లా టేకుమట్లలో మిట్ట మధ్యాహ్నం ద్విచక్ర వాహనం వెళ్తున్న దంపతులను పల్సర్ వాహనంపై ఇద్దరు వ్యక్తులు వెంబడించి చైన్ స్నాచింగ్ కు పాల్పడిన సంఘటన మండలంలోని రాఘవరెడ్డి పేట శివారులో చోటు చేసుకుంది.

పోలీసుల కథనం ప్రకారం పెద్దపల్లి జిల్లా, కాల్వశ్రీరాంపూర్ మండలం, కిష్టంపేటకు చెందిన పులగోర్ల చేరాలు-వనజ దంపతులు వ్యక్తిగత పనిపై జమ్మికుంటకు వెళ్ళి చిట్యాల మండలంలోని వరికోల్ పల్లికి బంధువుల ఇంటికి వెళ్తున్న క్రమంలో టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డిపేట శివారులో ఇద్దరు వ్యక్తులు పల్సర్ బైక్ పై వెంబడించి చైన్ స్నాచింగ్ కు పాల్పడినట్లు తెలిపారు.

వారిని రాఘవరెడ్డిపేట వరకు వెంబడించగా కుందనపల్లి వైపు వెళ్ళినట్లు తెలిపారు. కాగా చైన్ విలువ రూ.2లక్షల 45వేలు ఉంటుందని తెలిపారు. భాదితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్, ఎస్సై గోగికారి ప్రసాద్ తెలిపారు.

ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం .. ఉప ముఖ్యమంత్రి భట్టి భరోసా

-నిరుద్యోగులకు ఉప ముఖ్యమంత్రి భట్టి భరోసా
-దీనికోసం ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నాం
-సివిల్స్ కు ఎంపికైన వారికి లక్ష ప్రోత్సాహం అందిస్తాం
-అశోక్ నగర్ సివిల్ సర్వీస్ కోచింగ్ సెంటర్ ప్రారంభం
-సివిల్స్ కు ఎక్కువమంది ఎంపికైతే రాష్ట్రానికి ప్రయోజనం

హైదరాబాద్, నవంబర్ 7:ఎన్నికల ముందు ప్రకటించినట్టుగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. హైదరాబాదులోని అశోక్ నగర్ లో సివిల్ సర్వీస్ కోచింగ్ సెంటర్ ను ఆయన నేడు ప్రారంభించారు.

ఈ సందర్భంగా భట్టి ఈ రాష్ట్రం కోరి కొట్లాడి తెచ్చుకున్నదే ఉద్యోగాల సాధన కోసం అని అన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని తరహాలో ఉద్యోగాల భర్తీకి ప్రతి ఏటా వార్షిక క్యాలెండర్ విడుదల చేస్తున్నామని చెప్పారు . ఏ పరీక్ష ఎప్పుడు నిర్వహిస్తామో ముందే తెలియజేస్తున్నామని చెప్పారు. ఇక గా ఇప్పటికే గ్రూప్ -1 పరీక్షలు విజయవంతంగా నిర్వహించామని, గ్రూప్ -2 పరీక్షలు నిర్వహించబోతున్నామని వెల్లడించారు.

ప్రశ్నాపత్రాల లీకేజీ, ఇతర ఇబ్బందులు లేకుండా రాష్ట్రంలో విజయవంతంగా ఉద్యోగాల భర్తీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మేధస్సు ఉన్నప్పటికీ నిరుపేదలు, మధ్య తరగతి వర్గాలవారు ఆర్థిక ఇబ్బందులతో యుపిఎస్సి పరీక్షలను సాధించడంలో ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి వారిని ఆర్థికంగా ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా మన రాష్ట్రం నుంచి మెయిన్స్ కు ఎంపికైన వారికి ఇంధన శాఖ పక్షాన ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహంగా అందించినట్లు తెలిపారు.

మెయిన్స్ సాధించి ఇంటర్వ్యూకు ఎంపికైన వారికి కూడా లక్ష రూపాయలు ప్రోత్సాహంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి మెటీరియల్, ప్రత్యేక శిక్షణ వంటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రోత్సాహకాలు అందిస్తున్నట్టు వివరించారు. సివిల్ సర్వీస్ కు మన రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున ఎంపిక అయితే మన ప్రాంతానికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

సివిల్ సర్వీస్ అయినప్పటికీ పాలనలో మనవాళ్లు ఎంత ఎక్కువ మంది ఉంటే ప్రాంతీయ అభిమానంతో సంక్షేమ పథకాలు, బడ్జెట్ రూపకల్పన, ఇతర అంశాల ద్వారా మన రాష్ట్రానికి అంత ఎక్కువ లబ్ధి చేకూర్చే అవకాశం ఉంటుందన్నారు. యూపీ క్యాడర్లో పనిచేస్తున్నప్పటికీ ప్రాంతీయ అభిమానంతో తెలుగు వారైన మోహన్ రావు, అరుణ ల ఆధ్వర్యంలో హైదరాబాదులో యుపిఎస్సి కోచింగ్ సెంటర్ ప్రారంభించడం అభినందనీయం అన్నారు.

ఏ అంశాలపై దృష్టి పెట్టి, ఎలా చదివితే ఎంపిక అవుతామో తెలుసుకుంటే ఎక్కువమంది సివిల్ సర్వీసెస్ కు ఎంపిక అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఉత్తర భారత దేశంలో ఎక్కువ అకాడమీలు అందుబాటులో ఉండడంతో ఆ రాష్ట్రాల నుంచి సివిల్ సర్వీసెస్ కు ఎక్కువమంది ఎంపిక అవుతున్నారని తెలిపారు. మన రాష్ట్రానికి మేలు జరగాలంటే పెద్ద సంఖ్యలో సివిల్స్ కోచింగ్ అకాడమీలు రావలసిన అవసరం ఉందన్నారు.

ప్రజల అవసరాలు,పెరుగుతున్న ట్రాఫిక్ కు అనుగుణంగా రోడ్ల అభివృద్ధి:ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

- బోనకల్ మండల కేంద్రంలో పర్యటించి రోడ్డు విస్తరణ,పటిష్ట పనులకు శంకుస్థాపనలు చేసిన ఉప ముఖ్యమంత్రి



ఖమ్మం, నవంబర్ 7: (నేటినిజం ప్రతినిధి): ప్రజల అవసరాల మేరకు, పెరుగుతున్న ట్రాఫిక్ కు అనుగుణంగా రోడ్లను అభివృద్ధి చేసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బోనకల్ మండల కేంద్రంలో పర్యటించి బోనకల్ నుండి ఆళ్లపాడు రోడ్డు వరకు ఎస్టీ.ఎస్.డి.ఎఫ్.నిధులు 15కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన రోడ్డు విస్తరణ, పటిష్టపరుచు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ఎక్కువ కాలం, భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా నాణ్యతగా రోడ్డు పనులు చేపట్టాలని, ప్రజల అవసరాలకు తగ్గట్లుగా,పెరుగుతున్న ట్రాఫిక్ కు అనుగుణంగా జిల్లాలో రోడ్ల నిర్మాణం, వెడల్పు, పటిష్టపరిచే కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సోదాల పేరుతో పోలీసులు మహిళల గదుల్లోకి వెళ్లడం సరికాదు

న్యూఢిల్లీ, నవంబర్ 7:సోదాల పేరుతో మహిళా నేతలు ఉన్న గదుల్లోకి పోలీసులు ప్రవేశించడం సరికాదని ఏఐసీసీ అగ్రనాయకురాలు, వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ప్రియాంక గాంధీ ఆగ్రహం వ్యక్తం చేసింది. మరికొద్ది రోజుల్లో కేరళలోని వాయనాడ్, పాలక్కడ్ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి.

దీంతో పలువురు కాంగ్రెస్ మహిళా నేతలు పాలక్కాడ్‌లోని ఓ హోటల్‌లో బస చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ కాంగ్రెస్ కార్యకర్త బ్యాగ్‌తో హోటల్ లోపలికి వెళ్లారు. అయితే నల్లధనం తీసుకెళ్తున్నారనే అనుమానాలు రావడంతో కేరళ ప్రభుత్వం విచారణ చేపట్టాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది.

ఈ క్రమంలో పోలీసులు హోటల ్‌కు వెళ్లి సోదాలు చేశారు. ఈ ఘటనపై స్పందించిన ప్రియాంక గాంధీ? ఆగ్రహం వ్యక్తం చేసింది. సోదాల పేరుతో అర్ధరాత్రి సమయంలో మహిళలు ఉన్న గదుల్లోకి పోలీసులు వెళ్లడం తప్పు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు.

చంద్రబాబు కృషితోనే ఐటీ రంగంలో అద్భుత ఫలితాలు.. లోకేష్

అమరావతి, నవంబర్ 7: ఐటీ రంగం అభివృద్ధి కోసం చంద్రబాబు చేసిన కృషి వల్లే అద్భుత ఫలితాలు వచ్చాయని అన్నారు మంత్రి నారా లోకేష్.. ఆయన ఇచ్చిన స్ఫూర్తితోనే మన విద్యార్థులు అద్భుతంగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. అమరావతిలోని విట్ వర్సిటీలో అంతర్జాతీయ ఉన్నత విద్య ప్రదర్శనను ఆయన నేడు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ? ముందు చూపుతో తమ ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల విదేశాల్లో ఇప్పుడు మన తెలుగు వాళ్లు మంచి స్థానాల్లో ఉన్నారన్నారు. అంతర్జాతీయ కంపెనీల్లో తెలుగువాళ్లు అగ్రస్థానంలో ఉన్నారని పేర్కొన్నారు. గెలవడం కోసం నిలబడాలన్న మాటను విద్యార్థులు గుర్తుపెట్టుకోవాలని కోరారు. అంతర్జాతీయ పరిణామాల గురించి అవగాహన పెంపొందించుకోవాలని కోరారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం-భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో
కిన్నెర ఆర్ట్ థియేటర్స్
సంప్రదాయ కళల ఉత్సవం
TRADITIONAL ART FORM FESTIVAL
2024 నవంబర్, 19 నుండి 22వ తేదీ వరకు ప్రతిరోజు సా॥ 6 గంటలకు
రవీంద్రభారతి (మెయిన్ హాల్), హైదరాబాద్

మంగళవారం 19 నవంబర్ 2024
సా॥ 6:00 నుండి 6:30 : ప్రారంభోత్సవం
సా॥ 6:30 నుండి 7:00 : పద్మశ్రీ పురస్కార గ్రహీత శ్రీ కనక రాజు శిష్యులు- శ్రీ సుదర్శన్ బృందంచే గుస్సాడి నృత్యం, ఆసిఫాబాద్, కొమరంభీమ్ జిల్లా
సా॥ 7:00 నుండి 7:30 : శ్రీ రాజయ్య బృందంచే - కొమ్ము కోయ - చింతూరు, భద్రాచలం జిల్లా.
సా॥ 7:30 నుండి 8:30 : తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం సమర్పించు జానపద సంగీత, నృత్య వైభవం - సమన్వయ : శ్రీ వంగ శ్రీనివాస్ గౌడ్

బుధవారం 20 నవంబర్ 2024
సా॥ 6:00 నుండి 6:45 : శ్రీ దాంతగాని వేంకటేశ్వర్లు బృందంచే (గుళ్ళపపాడు, సూర్యాపేట జిల్లా) సీతా కల్యాణం బుర్రకథ
సా॥ 6:45 నుండి 7:15 : సభాకార్యక్రమం
సా॥ 7:15 నుండి 8:30 : డా॥ వేదాంతం రామలింగశాస్త్రి బృందంచే భక్త ప్రహ్లాద - కూచిపూడి యక్షగానం

గురువారం 21 నవంబర్ 2024
సా॥ 6:00 నుండి 7:00 : భయ నాటక బృందంచే (అనంతపురం) పద్మశ్రీ పురస్కార గ్రహీత శ్రీ దిలవాయి చలపతిరావు సమర్పించు సుందరకాండ తోలుబొమ్మలాట - దర్శకత్వం: శ్రీ యస్. చితంబర రావు, ధర్మవరం
సా॥ 7:00 నుండి 7:30 : సభాకార్యక్రమం
సా॥ 7:30 నుండి 8:30 : శ్రీ ఆంజనేయస్వామి బృందం (గద్వాల్) సమర్పించు మైరావణ వధ తోలుబొమ్మలాట - దర్శకత్వం: శ్రీ కె. ప్రసాద్

శుక్రవారం 22 నవంబర్ 2024
సా॥ 6:00 నుండి 7:00 : పద్మశ్రీ పురస్కార గ్రహీత శ్రీమతి ఉమామహేశ్వరి భాగవతారిణి గారిచే రుక్మిణీ కల్యాణం - హరికథాగానం
సా॥ 7:00 నుండి 7:30 : సభాకార్యక్రమం
సా॥ 7:30 నుండి 8:30 : శ్రీమతి పద్మాలయ ఆచార్య భాగవతారిణి -నాగర్‌కర్నూల్ గారిచే పార్వతీ కల్యాణం - హరికథాగానం

డా॥ ఆర్. ప్రభాకరరావు, ఐపిఎస్. (ఆ.), అధ్యక్షులు
మద్దాళి రఘురామ్, కార్యదర్శి

ఇమేజింగ్ టెక్నాలజీతో కొత్తపుంతలు తొక్కుతున్న వైద్యరంగం

(08 నవంబర్ "ప్రపంచ రేడియోగ్రఫీ దినం" సందర్భంగా)

వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. వ్యాధి నిర్ధారణ, ఇమేజింగ్ టెక్నాలజీలు, శస్త్ర చికిత్సలు, ఔషధ రంగాల్లో పెనుమార్పులకు నాంది పలుకుతున్నాం. నేడు ఎక్స్-రే, ఎంఆర్ఐ లాంటి ముఖ్యమైన రేడియేషన్ ఆధారిత టెక్నాలజీలను రోగ నిర్ధారణలో వాడడంతో చికిత్సలకు మార్గం సుగమం అవుతున్నది. అత్యాధునిక వైద్యరంగంలో రేడియోగ్రాఫర్లు, రేడియోలాజిక్ టెక్నాలజిస్టుల పాత్రను కొనియాడడానికి ప్రతి ఏట 08 నవంబర్‌న విశ్వమానవాళి "ప్రపంచ రేడియోగ్రాఫర్స్ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. వరల్డ్ రేడియోగ్రఫీ డే-2024 నినాదంగా "రేడియోగ్రాఫర్స్ : కనిపించని దానిని చూడగలగడం (రేడియోగ్రాఫర్స్ : సీయింగ్ ది అన్‌సీన్)" అనబడే థీమ్‌ను తీసుకొని ప్రచారం చేస్తున్నారు. ప్రపంచ రేడియోగ్రఫీ దినం సందర్భంగా చరేడియోలాజిక్ టెక్నాలజీ, చమెడికల్ఇమేజింగ్ లాంటి హాష్ ట్యాగ్‌లు వాడుతూ సామాజిక మాధ్యమాల్లో కూడా ప్రచారం చేయడం పరిపాటి అవుతున్నది.

ఎక్స్- కిరణాల ఆవిష్కర్త డబ్ల్యూ. సి. రాంటిజెన్:

1895, 08 నవంబర్‌న విల్‌హెమ్ కాన్రడ్ రాంటిజెన్ కృషి ఫలితంగా ఎక్స్-కిరణాల ఆవిష్కరణ జరగడం, వైద్య రంగంలో రోగ నిర్ధారణ సులభం కావడం అనే సందర్భాన్ని ఆసరాగా తీసుకొని 2004 నుంచి ప్రతి ఏట వరల్డ్ రేడియోగ్రఫీ డే పాటిస్తున్నాం. శస్త్ర చికిత్స చేయకుండానే రేడియేషన్ టెక్నాలజీని ఉపయోగించి రోగి శరీరం లోపల జరుగుతున్న మార్పులను, అవయవాల స్థితులను చూడగలగడంతో వ్యాధి వివరాలను తెలుసుకోవడం తేలికైంది. ఎక్స్-కిరణాలతో ప్రారంభమైన రేడియోషన్ ఆధారిత ఇమేజింగ్ టెక్నాలజీ ద్వారా సిటి-స్కాన్, ఎంఆర్ఐ, అల్ట్రాసౌండ్ లాంటి రేడియోషన్ టెక్నిక్స్ అందుబాటులోకి రావడంతో వైద్యరంగం కొత్త పుంతలు తొక్కుతున్నది. క్యాన్సర్ ట్యూమర్స్, ఎముకలు విరగడం, న్యుమోనియా, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లను సులభంగా గుర్తించడం, తగు వైద్యాలను అందించడం నేటి విధానం అయ్యింది.

రేడియోగ్రఫర్లకు కృతజ్ఞతలు తెలిపే సందర్భం:

ఆధునిక వైద్య రంగంలో రేడియోషన్ టెక్నాలజీ ప్రాధాన్యం పెరగడంతో సాధారణ రేడియోగ్రఫీ డిప్లమా కోర్సులతో పాటుగా వైద్య కళాశాలలు రేడియోలజీలో పిజి కోర్సులను సహితం ప్రారంభించడం చూసేతున్నాం. శరీరాన్ని తాకకుండా, దేహం లోపల అవయవాల పని తీరును, వాటిలో వచ్చిన మార్పులను తెలుసుకోవడానికి శరీర భాగాలకు రేడియోషన్‌ను పంపించి ఫలితాలను విశ్లేషిస్తున్నారు. నేటి డిజిటల్-ఏఐ యుగంలో వైద్యరంగం ఎంతో ప్రగతిని సాధించడం, చికిత్సలు సులభం కావడం, ప్రజారోగ్య పరిరక్షణ తేలిక కావడం లాంటివి సుసాధ్యం కావడానికి రేడియోగ్రాఫర్లు నిరంతరం కృషి చేస్తున్నారని గమనించి వారి కృషిని మెచ్చుకోవడం, వారిని ప్రోత్సహించడం లాంటివి ప్రపంచ రేడియోగ్రఫీ దినం రోజున నిర్వహిస్తున్నారు.

చూడలేని వాటిని చూడగలగడం, ముట్టుకోకుండానే వ్యాధి మర్మాన్ని తెలుసుకోవడం, క్షణాల్లో వ్యాధి నిర్ధారణ చేయగలగడం, వైద్యులు సరైన ఔషధాలను సూచించగలగడం లాంటివి రేడియోగ్రాఫర్ల కృషితోనే సాధ్యం అవుతున్నాయని గమనిస్తూ 08 నవంబర్‌న మన సమీప డయగ్నాస్టిక్ సెంటర్స్‌లో సేవలందిస్తున్న రేడియోగ్రాఫర్లను గుర్తించి వారిని సన్మానాలతో ప్రోత్సహిస్తూ, కృతజ్ఞతలు సహితం కెలియజేద్దాం, అనారోగ్యాలను తొలి దశలోనే నిర్ధారించుకొని తరిమేద్దాం.

సుప్రీం కోర్టు మూడు ప్రచురణలను విడుదల చేసిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ, నవంబర్ 7:రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదీ ముర్ము ఈ రోజు (నవంబర్ 5న) రాష్ట్రపతి భవన్ లో జరిగిన ఒక కార్యక్రమంలో సుప్రీం కోర్టుకి చెందిన మూడు ప్రచురణలను విడుదల చేశారు. 1. 'జస్టిస్ ఫర్ నేషన్: రిఫ్లెక్షన్స్ ఆన్ 75 ఇయర్స్ ఆఫ్ ద సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా' 2. 'ప్రిజన్స్ ఇన్ ఇండియా: మ్యాపింగ్ ప్రిజన్ మాన్యువల్స్ ఫర్ రిఫార్మేషన్ అండ్ డీకన్జెషన్' 3. 'లీగల్ ఎయిడ్ త్రూ లా స్కూల్స్: ఎ రిపోర్ట్ ఆన్ వర్కింగ్ ఆఫ్ లీగల్ ఎయిడ్ సెల్స్ ఇన్ ఇండియా' - అనే శీర్షికలతో ఈ మూడు పుస్తకాలూ విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా మాట్లాడిన రాష్ట్రపతి, మన దేశానికి సొంతమైన విలువలూ వాస్తవాల ఆధారంగా బలమైన న్యాయ వ్యవస్థను సుప్రీం కోర్టు అభివృద్ధి పరిచిందని అన్నారు. 75 ఏళ్ళ ప్రయాణంలో సుప్రీం కోర్టు సాధించిన ఘనతలను 'జస్టిస్ ఫర్ నేషన్ పుస్తకం' వెల్లడిస్తోం దని రాష్ట్ర పతి హర్షం వ్యక్తం చేశారు. జనజీవి తంలోని భిన్న పార్శ్వాలపై సుప్రీం కోర్టు ప్రభావాన్ని కూడా పుస్తకం తెలియజేస్తోందని అన్నారు. అందరికీ సమానత్వం దిశగా సమాజం చేస్తున్న ప్రయాణాన్ని మన న్యాయ వ్యవస్థ పటిష్ఠపరచవలసి ఉందని రాష్ట్రపతి అన్నారు. దేశంలోని లీగల్ ఎయిడ్ సెల్స్ పనితీరుపై వెలువడ్డ సమీక్ష, న్యాయ కళాశాలల్లోని న్యాయ విభాగాలపై దృష్టి సారించడం పట్ల రాష్ట్రపతి సంతృప్తి వ్యక్తం చేశారు. న్యాయ సహాయాన్ని అందించే లీగల్ ఎయిడ్ కేంద్రాలు, యువతకు న్యాయ వ్యవస్థ పట్ల సమగ్ర అవగాహన కల్పించడమే కాక, అణగారిన వర్గాల అవసరాల పట్ల స్పృహను కలిగిస్తున్నాయన్నారు. విచారణ కోసం ఎదురుచూస్తున్న ఖైదీల పరిస్థితి ఆందోళన కలిగించే అంశమన్న రాష్ట్రపతి, కారాగార వ్యవస్థపై జరిగిన అధ్యయనం, జైళ్ళలో ఖైదీల సంఖ్యను తగ్గించడంలో న్యాయ వ్యవస్థ పాత్రను చర్చించడం సంతోషం కలిగించే అంశమని అన్నారు. నేడు విడుదలైన పుస్తకాలు ఉచిత న్యాయ సహాయం, జైళ్ళ సంస్కరణ వంటి లక్ష్యాలను చేరుకోవడంలో సహాయపడగలవన్న ఆశాభావాన్ని శ్రీమతి ముర్ము వ్యక్తపరిచారు. గణ తంత్ర రాజ్యంగా దేశం సాగిస్తున్న ప్రయాణంలో దేశ అత్యున్నత న్యాయ స్థానం పోషించిన అసమాన పాత్రను కూడా ఈ మూడు పుస్తకాలు తెలియ జేస్తున్నాయని చెప్పారు. సుప్రీం కోర్టుని అత్యున్నత ప్రమాణాలు పాటించే వ్యవస్థగా తీర్చిదిద్దిన ప్రస్తుత, గత కాల న్యాయ కోవిదులకు ఈ సందర్భంగా రాష్ట్రపతి అభినందనలు తెలియజేశారు.

ఎల్ఎంవీ లైసెన్స్ ఉన్నవారు రవాణా వాహనాన్ని కూడా నడపొచ్చు - సుప్రీం కోర్టు కీలక తీర్పు

న్యూ డిల్లీ నవంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ వివాదంపై సుప్రీం కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఎల్ఎంవీ లైసెన్స్ ఉన్నవారు రవాణా వాహనాన్ని కూడా నడపొచ్చని, దానికి మరో లైసెన్స్ తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. వ్యాపారం చేసుకునే వ్యక్తులు ఆటోలు, క్యాబ్‌లు నడిపేవారు ఎల్ఎంవీ లైసెన్సుతో 7500 కిలోల కంటే తక్కువ బరువున్న కమర్షియల్ వాహనాలను నడపొచ్చని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వం లోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం వెల్లడించింది. 2017 ముకుంద్ దేవాంగన్ వర్సెస్ ఓరియెంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ కేసులో త్రిసభ్య ధర్మాసనం 7500 కిలోల గరిష్ఠ బరువుకు మించని రవాణా వాహనాన్ని తేలికపాటి వాహనం (ఎల్ఎంవీ) పరిధి నుంచి మినహాయించవద్దని తీర్పునిచ్చింది.అయితే దానికి అనుమతిస్తే ఎల్ఎంవీ లైసెన్స్ ఉన్న వ్యక్తి బస్సు, ట్రక్కు లేదా రోడ్ రోలర్‌ను కూడా నడపడానికి వీలు కల్పిస్తుందని , దీనివల్ల పౌరుల జీవితాలు ప్రమాదంలో పడతాయని పేర్కొంది. నష్టపరిహారం చెల్లించడానికి బీమా కంపెనీలపై భారం పెరిగే అవకాశం ఉందని భావించిన ఇన్సూరెన్స్ కంపెనీలుత్రిసభ్య ధర్మాసనం తీర్పును సవాలు చేస్తూ సుప్రీంలో 75 పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ పిటిషన్లపై తాజాగా దర్యాప్తు చేసిన జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వం లోని రాజ్యాంగ ధర్మాసనం త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పునే పూర్తిగా సమర్థిస్తూ ఇన్సూరెన్స్ కంపెనీలు వేసిన పిటిషన్లను కొట్టివేసింది. మోటారు వాహనాల చట్టం (ఎంవీ చట్టం) కింద పేర్కొన్న అదనపు శిక్షణ, అర్హత ప్రమాణాలు 7500 కిలోల కంటే తక్కువ బరువును రవాణా చేసే వాహనాలను నడపాలనుకొనే వ్యక్తులకు వర్తిస్తాయని పేర్కొంది. అంతకంటే ఎక్కువ బరువున్న వాహనాలు ఈ పరిధి లోకి రావని స్పష్టం చేసింది. ఇది డ్రైవర్ల జీవనోపాధికి సంబంధించిన సమస్య కాబట్టి చట్టానికి సవరణలు తీసుకువచ్చి ,, వారికి ఒక మార్గాన్ని చూపాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ సవరణలు రోడ్డు, రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ (ఎంఓఆర్‌టిహెచ్) వద్ద పెండింగ్‌లో ఉన్నాయని అటార్నీ జనరల్ ఆర్. వెంకట రమణి న్యాయస్థానానికి తెలియజేశారు. సరైన సమయంలో వాటిని నోటిఫై చేస్తామన్నారు.

విమానయాన రంగానికి చెందిన 51 మంది మహిళా విజేతలతో కేంద్ర మంత్రి శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు భేటీ

న్యూఢిల్లీ, నవంబర్ 7:"ప్రజలతో రాష్ట్రపతి" కార్యక్రమంలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పౌర విమానయాన రంగానికి చెందిన 51 మంది మహిళా విజేతలను కలుసుకున్నారు. వీరిలో పైలెట్లు, విమాన సహాయ సిబ్బంది, సాంకేతిక సిబ్బంది, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు, మెయింటెనెన్స్ ఇంజినీర్లు, విమానాశ్ర్రయ నిర్వహణ, నియంత్రణ అధికారిణులు ఉన్నారు.

మహిళా విజేతలందరికీ కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో విందు ఏర్పాటైంది. ఈ సందర్భంగా మహిళా విజేతలతో ముచ్చటించిన మంత్రి, వారి విజయగాథలను ఆసక్తిగా విన్నారు. వారి దీక్ష, పట్టుదల, స్థైర్యాన్ని ప్రశంసించిన మంత్రి, తమ విజయ సందేశాన్ని దేశంలోని మారుమూల ప్రాంతాలకు చేర్చాలని, తద్వారా గ్రామాల్లోని యువతులు విమాన యాన రంగంలో ప్రవేశించేందుకు తగిన స్ఫూర్తినందించాలని మహిళా విజేతలకు విజ్ఞప్తి చేశారు. మహిళలనుద్దేశించి ప్రసంగిస్తూ, " నేటి ఈ భేటీ ఎంతో ముఖ్యమైనది. పౌర విమానయాన రంగంలో ప్రతిభ చూపిన వీరందరూ ఎన్నో సవాళ్ళను అధిగమించి, మూస పద్ధతులని తోసిపు చ్చిన ధీర వనితలు. పారంపర్యంగా పురుషుల ప్రాబల్యం గల రంగంలో నాయకత్వ స్థాయికి ఎదిగిన వీరిని ప్రభుత్వం సత్కరిస్తోంది" అని మంత్రి హర్షాన్ని వెలిబుచ్చారు. పౌర విమాన యాన శాఖ కార్యదర్శి శ్రీ వుమ్లుం గ్మంగ్ వోల్నామ్, ఇతర సీనియర్ అధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు.

నిర్దిష్టమైన ప్రణాళిక, మార్పులతో ప్రజల్లోకి ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ

-పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ శివ లెంక నాగ ఉదయ లక్ష్మి

హైదరాబాద్ నవంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ (ఐపిసి) ఆవిర్భవించనప్పటి నుంచి రాజకీయంగా జాతీయ స్థాయి కి ఎదగాలని చేసే ప్రయత్నాలలో బాగంగా నిర్దిష్టమైన ప్రణాళికతో కొన్ని మార్పులతో ప్రణాళికను రూపొందిస్తున్నట్లు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ శివ లెంక నాగ ఉదయ లక్ష్మి తెలిపారు.గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో జాతీయ రాష్ట్ర నాయుకులు పార్టీ లో ముందునుంచి వున్న నాయకులు కానీ.ప్రస్తుతం వున్న నాయకులు విధిగా పాల్గొనవలసినదిగా ఆమె కోరారు.ఇప్పటి వరకు పార్టీ లో కొనసాగుతున్న నాయకులు, కార్యకర్తలు పార్టీ మీటింగ్ లలో పాల్గొనక పోవడం మూలంగా పార్టీ ఎదుగుదలకు అంతరాయం కలుగుతోందని ఆమె ఆవేదన్న వ్యక్తం చ్జేసారు..అందువలన ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో కొన్ని మార్పులతో. ఐపిసి నీ బలోపేతం చేయడానికి పార్టీ అదిష్టానం తీర్మానిచినట్లు ఆమె వెల్లడించారు. కావున ప్రతి నాయకుడు కార్యకర్త తమ వివరాలు తమ పోస్ట్ అన్ని వివరాలు 18.11.2024.వ తేది.వరకు తెలియచేయవలసినదిగా విజ్ఞప్తి చేసారు.. ఒక వేళ తమ వివరాలు తెలియ చేయనిచో అధిష్టానం కొత్త నిర్ణయాలు తీసుకునే దిశలో వుందని అందరకి పత్రికా తెలిపారు.వారివారి వివరాలు 6304917065 మొబైల్ నంబర్ కు వాట్స్ అప్ ద్వార తెలియ జేయవలసిన్దిగా ఉదయ లక్ష్మి కోరారు.

నేటి నుంచీ15 రోజులపాటు జల్ ఉత్సవ్

న్యూఢిల్లీ, నవంబర్ 7:'జల్ ఉత్సవ్' ను రేపటి నుంచి 15 రోజుల పాటు నీతి ఆయోగ్ నిర్వహించనుంది. జల నిర్వహణ, జల సంరక్షణ, జల వనరులను ఎక్కువకాలం పాటు వినియోగించుకొనే టట్టు చూసుకోవడం.. ఈ విషయాలపై ప్రజల్లో చైతన్యాన్ని తీసుకుని రావాలన్నది ఈ ఉత్సవ ఉద్దేశం. డిసెంబరు-2023 లో జరిగిన ప్రధాన కార్యదర్శుల మూడో సమావేశం సందర్భంగా 'నదీ ఉత్సవ్' మాదిరిగానే 'జల్ ఉత్సవ్'ను కూడా నిర్వహించాలని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ చేసిన సూచనకు అనుగుణంగా ఈ ప్రచార ఉద్యమాన్ని నిర్వహిస్తున్నారు.

నేషనల్ జల్ జీవన్ మిషన్, తాగునీరు - పారిశుధ్య విభాగం (డ్రింకింగ్ వాటర్ అండ్ శానిటేషన్ డిపార్టుమెంట్- డీడీడబ్ల్యూఎస్), జల్ శక్తి మంత్రిత్వ శాఖల భాగస్వామ్యంతో జల ఉత్సవాన్ని- 20 ఆకాంక్షాత్మక జిల్లాలు/బ్లాకులలో ఈ నెల 6 నుంచి 24 వరకూ నిర్వహించనున్నారు. 20 రాష్ట్రాలలో ప్రారంభించే ఈ ఉత్సవంలో జల వనరులను కాపాడుకోవడంలో భాగంగా ప్రజలు పాలుపంచుకోవాలని పిలుపును ఇవ్వనున్నది. నీటిని అవసరం మేరకు వాడుకోవాలన్న జాగృతిని కుటుంబాల్లో కల్పించడం, నీటి నిర్వహణకు ప్రాధాన్యాన్ని ఇవ్వాలని నీటి సరఫరా సంస్థలకు, ఏజెన్సీలకు చెప్పడం - ఈ ఉత్సవ ఉద్దేశం. బడిపిల్లలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయడం ద్వారా వారి కుటుంబాలలో, వారు ఉంటున్న పేటలలో నీటి వినియోగ ప్రాముఖ్యాన్ని వారు ప్రచారం చేసేటట్లు తగిన మెళకువలను అందిస్తారు.

ట్రంప్ గెలుపుతో..దిగొచ్చిన బంగారం ధరలు

న్యూ డిల్లీ నవంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);గత కొన్ని రోజులుగా పరుగులు పెడుతున్న బంగారం ధరలకు బ్రేక్ పడింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ గెలుపొందిన విషయం తెలిసిందే. దీంతో ఫారెక్స్ మార్కెట్లో యూఎస్ డాలర్ పుంజుకుంది. డాలర్ విలువ పెరగడంతో.. రూపాయి విలువ తగ్గింది. ఫలితంగా పుత్తడి ధరలు కూడా దిగివచ్చాయి.గత రెండు రోజుల్లో పది గ్రాముల బంగారం ధర రూ.2,100 తగ్గింది. అదే సమయంలో వెండి ధర కిలోకు రూ.4,050 తగ్గింది. గురువారం నాటికి మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో డిసెంబర్ డెలివరీ గోల్డ్ కాంట్రాక్ట్ 0.37 శాతం క్షీణతతో 10 గ్రాముల బంగారం ధర రూ.76,369 వద్ద ప్రారంభమైంది. వెండి డిసెంబర్ ఫ్యూచర్ కాంట్రాక్ట్‌లు 0.24 శాతం తగ్గి రూ.90,601కి చేరింది. బుధవారం నాడు ఇంట్రాడే ట్రేడింగ్‌లో కిలో వెండి ధర రూ.3,158 వరకూ పతనమై 91,490 వద్ద నిలిచిన విషయం తెలిసిందే.ఇండియా బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్ ప్రకారం.. దేశంలో 24 క్యారెట్ల 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ. 76,570గా ఉంది. 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.74,720గా, 20 క్యారెట్ల తులం బంగారం ధర రూ.68,130, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.62,201గా ఉంది. గుడ్‌రిటర్న్స్ డేటా ప్రకారం.. గురువారం దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,790 తగ్గి రూ.78,710కి చేరింది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,650 తగ్గి రూ.72,150 వద్ద కొనసాగుతోంది.

వెనుకబడ్డాం సహకరించండి.. చంద్రబాబుకు శబరి వినతి

అమరావతి, నవంబర్ 7:నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం బేతంచెర్లలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ గా (ఆన్ లైన్) ద్వారా 220 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. ఈ నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, డోన్ ఎమ్మెల్యే కొట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈసందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ? అన్ని రంగాల్లో వెనుకబడ్డ నంద్యాల జిల్లాకు మీ సహాయ, సహకారం ఎంతో అవసరమని సీఎం చంద్రబాబును కోరారు. నాపరాతి పరిశ్రమలు అధికంగా ఉన్న బేతంచెర్ల ప్రాంతంలో నిత్యం విద్యుత్ లోవోల్టేజ్ సమస్య, కరెంటు కోత అధికంగా ఉండడం వల్ల నాపరాతి పరిశ్రమ యాజమాన్యం, కార్మికులు ఇబ్బంది పడేవారన్నారు. 2018-2019 లో మీ చేతుల మీదుగా ఈ నూతన విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారన్నారు.

గత ఇదేళ్ళ వైసీపీ పాలనలో నిర్లక్ష్యం కాబడ్డ ఈ సబ్ స్టేషన్ కు మళ్ళీ మీరు ముఖ్యమంత్రిగా అయిన వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేసి మీ చేతుల మీదుగా ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. విద్యుత్ కష్టాలు తొలగించిన మీకు బేతంచెర్ల ప్రాంతం రుణపడి ఉంటుందని సీఎం చంద్రబాబుకు ఎంపీ బైరెడ్డి శబరి చెప్పారు.

వైసీపీ విజయనగరం స్థానిక సంస్థల అభ్యర్థిగా చిన అప్పల నాయుడు

అమరావతి నవంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ఏపీలో త్వరలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికలో అధికార కూటమి, విపక్ష పార్టీలు తలమునకలవుతున్నాయి. వైసీపీ తరుపున విజయనగరం స్థానిక సంస్థల అభ్యర్థిగా చిన అప్పల నాయుడును పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది.పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో చిన అప్పల నాయుడు పేరును ఖరారు చేశారు. టీడీపీ ఆవిర్భావం సమయంలో ఎన్‌టీ రామారావు పిలుపుమేరకు టీడీపీలో చేరిన చిన అప్పలనాయుడు బొబ్బిలి నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా మూడుసార్లు గెలుపొందారు. 2019 లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. ప్రొటెం స్పీకర్‌గా 175 మంది ఎమ్మెల్యేలచే ఆయన ప్రమాణం చేయించారు. విజయనగరం జిల్లాలో స్థానిక సంస్థలకు 753 మంది ప్రతినిధుల కుగాను వైసీపీకి 592 మంది ప్రతినిధులున్నారు. ఈ స్థానాన్ని కూడా వైసీపీ ఖాతాలో పడే విధంగా వైసీపీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని వైఎస్ జగన్ సూచించారు.

చీర బిగువుగా కట్టుకోవడం వల్ల చర్మ క్యాన్సర్ ముప్పు

- మహిళలకు వైద్యులు కీలక హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: భారతీయ వస్త్రధారణలో చీరది ప్రత్యేక స్థానం. దేశంలో ఎక్కువ మంది మహిళలు చీరలే కట్టుకుంటారు. అయితే, చీర కట్టుకోవడాన్ని ఇష్టపడే మహిళలకు వైద్యులు కీలక హెచ్చరిక చేశారు. చీర బిగువుగా కట్టుకోవడం వల్ల చర్మ క్యాన్సర్ ముప్పు ఉంటుందని తెలిపారు.మహారాష్ట్రలోని వార్ధలో ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ మెడికల్ కాలేజీ, బీహార్‌లోని మధుబని కాలేజ్ అండ్ హాస్పిటల్‌కు ఇటీవల ఇద్దరు మహిళలు పార్శ్వంపై నొప్పితో వచ్చారు. వీరిని పరీక్షించిన వైద్యులు ఇద్దరికీ మార్జోలిన్ అల్సర్ అనే చర్మ క్యాన్సర్ ఉన్నట్టు గుర్తించారు.వీరిద్దరూ రోజూ చీర కట్టుకుంటారని, చీర లోపల పెట్టికోట్‌ను నడుముకు బిగువుగా కట్టుకోవడం వల్లే చర్మ క్యాన్సర్ బారిన పడ్డారని వైద్యులు గుర్తించారు. నడుముకు బిగువుగా చీర లేదా పెట్టికోట్ కట్టడం వల్ల తీవ్రమైన ఒత్తిడి కలిగి అల్సర్ ఏర్పడుతుందని, ఇది క్యాన్సర్‌గా మారే ప్రమాదం ఉంటుందని వైద్యులు పేర్కొన్నారు.

గ్రామ వాలంటీర్లను జగన్ ప్రభుత్వం మోసం చేసి ఉద్యోగంలో పెట్టుకుంది

-డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కీలక వ్యాఖ్యలు

అమరావతి నవంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: గ్రామ వాలంటీర్లను జగన్ ప్రభుత్వం మోసం చేసి ఉద్యోగంలో పెట్టుకుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో సర్పంచుల సంఘాల ప్రతినిధులతో పవన్‌కల్యాణ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో పవన్ మాట్లాడుతూ ప్రభుత్వ రికార్డుల్లో ఎక్కడా గ్రామ వాలంటీర్ల అంశమే లేదని, అసలు ఉద్యోగాల్లోనే లేరంటే రద్దు అనే అంశం ఎక్కడుందని ప్రశ్నించారు.వైసీపీ జగన్ (పాలనలో గ్రామ పంచాయతీ నిధులను దారి మళ్లించారని , రాష్ట్రంలోని 12,900 పంచాయతీల్లో నిధులను గత ప్రభుత్వం వాడేసుకుందని పేర్కొన్నారు. ఇతర అవసరాలకు రూ. 8,629 కోట్లు మళ్లించారని విమర్శించారు. మరో నెలలో రూ. 750 కోట్లు పంచాయతీల ఖాతాలకే రాబోతున్నాయని వెల్లడించారు.ఇప్పటికే సర్పంచుల డిమాండ్లలో కీలకమైనవి గుర్తించి పూర్తి చేశామని అన్నారు. కేరళ అధికారి కృష్ణతేజను డిప్యుటేషన్‌పై తీసుకొచ్చి ఆయన సహకారంతోనే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేశామని వివరించారు. ఎంపీ నిధుల ద్వారా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు.గత ప్రభుత్వం పెండింగ్ నిధులు కూడా విడుదలకు కేబినెట్‌లో నిర్ణయించామన్నారు. గత ప్రభుత్వం బాధ్యత లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించిందని, వాటిని సరిచేయడానికి చంద్రబాబు అనుభవం కీలకంగా మారిందన్నారు .

ఇఫీ ఆధ్వర్యంలో నలుగురు భారతీయ సినీ దిగ్గజాల శతాబ్ది ఉత్సవాలు

న్యూఢిల్లీ, నవంబర్ 7:భారతీయ సినిమాను బహుముఖీనంగా తీర్చిదిద్దిన నలుగురు సినీ దిగ్గజాలకు 55వ భారత అంతర్జాతీయ చలనచిత్రోత్సవం తగిన రీతిలో గౌరవించనున్నది. సినిమా రంగంలో అసాధారణ సేవలందించిన– రాజ్ కపూర్, తపన్ సిన్హా, అక్కినేని నాగేశ్వరరావు (ఏఎన్నార్), మహమ్మద్ రఫీల గౌరవార్థం.. ఇఫీ ప్రత్యేక కార్యక్రమాల్ని రూపొందించింది. వీటిలో అనేక సినిమా ప్రదర్శనలు, ముఖాముఖి కార్యక్రమాలు, ఇంకా ఇతర కార్యక్రమాల ద్వారా ఈ కళాకారుల గురించి ప్రతినిధులకు పరిచయం చేస్తారు.

కాలదోషం పట్టని అపురూప చిత్రాలను పునరుద్ధరించిన ఎన్ఎఫ్ డీసీ– ఎన్ఎఫ్ఏఐ

అజరామరంగా నిలిచే ప్రముఖుల చిత్రాలను ప్రదర్శించడం ద్వారా ఇఫీ ఆయా కళాకారులకు నివాళి అర్పించనున్నది. ఎన్ఎఫ్ డీసీ – ఎన్ఎఫ్ఏఐ అపురూప చిత్రాలను పునరుద్ధరించాయి. భారత సినీ చరిత్రలో పేరెన్నిక గన్న చలన చిత్రాలను ప్రేక్షకులకు పరిచయం చేయాలని నిర్ణయించారు. పాత చిత్రాలకు కొత్త హంగులు అందించడం ద్వారా వాటిని పునరుద్ధరించి, ప్రేక్షకులకు కనువిందు చేయనున్నారు.

డిజిటల్ గా పునరుద్ధరించిన రాజ్ కపూర్ చిత్రం ఆవారాను ప్రదర్శించనున్నారు. సగటు మనిషి జీవితంలోని ఆత్మీయతానురాగాలు, హాస్యం, సహానుభూతులను కళ్లకు కట్టినట్లు రాజ్ కపూర్ ఆ సినిమాలో చూపించారు. పునరుద్ధరించిన సినిమాను ప్రదర్శించడం ద్వారా– రాజ్ కపూర్– భారతీయ సినిమాకు అందించిన అద్వితీయమైన సేవలతోపాటు, సామాజిక అంశాలను నిశితంగా, ఆర్ద్రంగా చిత్రించిన వైనాన్ని కళ్లకు కట్టనున్నారు.

తపన్ సిన్హా దర్శకత్వం వహించిన హార్మోనియం చిత్రాన్ని ప్రదర్శిస్తారు. దీని ద్వారా తపన్ సిన్హా క్లిష్టమైన కథన శైలి గురించి ప్రేక్షకులు తెలుసుకోవడం వీలవుతుంది. బలమైన ఇతివృత్తానికీ, నిశితమైన కథనానికీ పేరెన్నికగన్న 'హార్మోనియం'... సిన్హా కళాత్మక ధోరణి, సినిమా శైలికీ ఉదాహరణగా నిలిచింది.

సినీ చరిత్రలో అక్కినేని నాగేశ్వరరావు (ఏఎన్ఆర్) స్థానాన్ని నుస్థిరం చేసిన చలనచిత్రం 'దేవదాసు'ను ఇఫీ ప్రదర్శించనున్నది. దేవదాసు.. ఇఫీ ప్రదర్శనల్లో హైలైట్ కానున్నది. పునరుద్ధరించిన ఈ సినిమాలో... దేవదాసుగా ఏఎన్నార్ పాత్ర మరింత ఆకర్షణీయంగా ఉంది. భారతీయతను నిశితంగా ప్రతిబింబించే పాత్రలో ఆయన భావోద్వేగభరిత ప్రదర్శనతో నేటి తరం ప్రేక్షకులు తాదాత్మ్యం చెందడం ఖాయం.

చివరిగా, హమ్ దోనో చిత్రాన్ని ప్రదర్శిస్తారు. ఆడియో, వీడియోపరంగా ఈ సినిమాకు మెరుగులు దిద్దారు. దిగ్గజ గాయకుడు మహమ్మద్ రఫీ చిరస్థాయిలో నిలిచే పాటలందించారు. సంగీతం, సినిమా రంగాలకు రఫీ అందించిన అసాధారణ సేవలకు తార్కాణంగా ఈ ప్రదర్శన నిలుస్తుంది. అన్ని తరాల వారినీ మంత్రముగ్ధులను చేసే ఆయన స్వరం వీనుల విందు కానున్నది.

సినీ ధృవతారల ఉత్సవం...

చిత్రాలనం ప్రదర్శించడంతోపాటు, ఈ నలుగురు సినీ ధృవతారల కృషిని ఈ చిత్రోత్సవమంతా ఇఫీ స్మరించుకుంటుంది. వారి జీవిత విశేషాలను వివరిస్తూ, వారి విజయాలను శ్లాఘిస్తూ ప్రారంభోత్సవంలో ఒక అద్భుతమైన ప్రదర్శనను రూపొందించారు. వారి సినీ ప్రస్థానాన్ని కళ్లకు కట్టేవిధంగా ఆడియో విజువల్ ప్రదర్శన కూడా నిర్వహించనున్నారు.

చర్చలు, సదస్సులు: గౌరవ అతిథులు, కుటుంబ సభ్యులతో చర్చలు, మౌఖిక సదస్సులు ఉంటాయి. వాటి ద్వారా వారి జీవిత విశేషాలను ప్రేక్షకులకు అందిస్తారు. చలనచిత్ర పరిశ్రమపై వారి కృషికి సంబంధించి వ్యక్తిగత, వృత్తిపరమైన అంశాలను ఎన్నింటినో ఆహూతులకు అందిస్తారు.

మై స్టాంప్ ఆవిష్కరణ: భారతీయ సంస్కృతి, సినిమాపై చెరగని ముద్రకు ప్రతీకగా, ఈ సినీ దిగ్గజాలకు గౌరవ సూచకంగా ప్రత్యేకమైన స్టాంపును ఇఫీ ఆవిష్కరించనుంది.

రెండు భాషల్లో కరపత్రాలు: నలుగురి విజయాలను ప్రముఖంగా ప్రస్తావిస్తూ... ప్రత్యేకంగా రెండు భాషల్లో విడుదల చేసే కరపత్రాలు ప్రతినిధులను ఆకట్టుకోనున్నాయి.

పాటల ప్రస్తావం: రాజ్ కపూర్ – మహ్మద్ రఫీ 150 పాటలతోపాటు తపన్ సిన్హా–ఏఎన్నార్ 75 పాటల సంగీత ప్రస్థానంపై రూపొందించిన కార్యక్రమం ఈ దిగ్గజాలు సంగీతపరంగా చేసిన కృషిని ప్రేక్షకుల ముందుంచుతుంది. భారతీయ సినీ సంగీతంపై వారు వేసిన చెరగని ముద్రను ప్రతిబింబిస్తుంది.

ప్రదర్శన: రాజ్ కపూర్, తపన్ సిన్హా, ఏఎన్నార్, మహ్మద్ రఫీ జీవిత విశేషాల అరుదైన జ్ఞాపకాలు, చిత్రాలు, కళాఖండాలతో నిర్వహించే ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ కానున్నది.

ప్రత్యేక కార్యక్రమాలు: ఈ ఉత్సవం సందర్భంగా ఒక్కో సినీ దిగ్గజానికి... ఒక్కో రోజు చొప్పున ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించారు. ప్రేక్షకులను నిమగ్నం చేసే కార్యక్రమాలు, డిజిటల్ ప్రదర్శనలు, క్విజ్ నిర్వహణ వంటివి అందులో ఉన్నాయి. ప్రేక్షకులకు ఈ దిగ్గజాల విశేషాలను తెలియజెప్పడంతోపాటు, శాశ్వతమైన వారి ఘనతను చాటడానికి ఇవి ఉపయోగపడతాయి.

సైకత కళా ప్రదర్శన: దిగ్గజ కళాకారులకు నివాళిగా ఈ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కళా అకాడమీలో పద్మశ్రీ పురస్కార గ్రహీత, ప్రముఖ సైకత కళాకారుడు శ్రీ సుదర్శన్ పట్నాయక్ సైకత కళా ప్రదర్శన ఉంటుంది.

కళ, చరిత్ర, భాగస్వామ్య అనుభవాలను ఒకే వేదికపై నుంచి అందించడం ద్వారా వారి ఘనతలతో భవిష్యత్ తరాలకు స్ఫూర్తినివ్వాలని, దాంతోపాటు సినీ ప్రపంచంపై రాజ్ కపూర్, తపన్ సిన్హా, అక్కినేని నాగేశ్వరరావు, మహ్మద్ రఫీ ప్రభావాన్ని చిరస్థాయిలో నిలపాలని ఇఫీ భావిస్తోంది.

ఇఫీ అంటే సినిమాల ప్రదర్శన, సినీ ప్రేమికుల సంగమం మాత్రమే కాదు! స్ఫూలంగా.. నిపుణులైన అనేకానేక మంది కళాకారుల సినీ అనుభవాలను పంచుకోవడం ఈ ఉత్సవ ఉద్దేశం. సినీ వినీలాకాశంలో... ఒక వెలుగు వెలిగిన ధృవతారల విశేషాలు భావితరాలకు కూడా ఎప్పటికీ స్ఫూర్తిదాయకం

ఏపీలో మెగా డీఎస్సీ 2024 వాయిదా

అమరావతి నవంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ఏపీలో మెగా డీఎస్సీ 2024 వాయిదా పడింది. షెడ్యూల్ ప్రకారం ఇవాళ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కావాల్సి ఉంది. కానీ అనివార్య కారణాల వల్ల డీఎస్సీ ప్రకటనను వాయిదా వేశారు. రెండు రోజుల కిందట ఏపీలో టెట్ ఫలితాలను వెల్లడించారు. దీంతో వెంటనే మెగా డీఎస్సీని విడుదల చేస్తారని అంతా ఆశించారు. కానీ వాయిదా వేశారు. రెండు రోజుల్లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామని పాఠశాల విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.మెగా డీఎస్సీ వాయిదా పడటానికి ఎస్సీ రిజర్వేషన్లే కారణమని తెలుస్తోంది. ఎస్సీ వర్గీకరణ అమలు చేసే వరకు ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేయకూడదని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తున్నది. ఎస్సీ రిజర్వేషన్లతో ఎస్సీలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని ఆక్షేపిస్తున్నది. ఈ క్రమంలోనే మంగళవారం నాడు ఏపీ సీఎం చంద్రబాబుతో మందకృష్ణ మాదిగ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రిజర్వేషన్ల అమలుకు సంబంధించి పలు అంశాలను చర్చించారు. అయితే డీఎస్సీ నియామకాల్లో ఎస్సీ రిజర్వేషన్ల అంశం కొలిక్కిరాకపోవడం, దీనిపై సీఎం నిర్ణయం తీసుకోవాల్సి ఉండటంతో డీఎస్సీ నోటిఫికేషన్ ఆలస్యం అవుతుందని తెలుస్తోంది.మొత్తం 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటన విడుదల కానుంది. ఇందులో ఎస్జీటీ 6371 పోస్టులు, స్కూల్ అసిస్టెంట్లు 7725 పోస్టులు, టీజీటీ 1781 పోస్టులు, పీజీటీ 286 పోస్టులు,, ప్రిన్సిపల్ 52 పోస్టులు, పీఈటీ 132 పోస్టులు ఉండనున్నాయి. ఎస్జీటీ పోస్టులు అత్యధికంగా కర్నూలు జిల్లాలో ఉన్నాయి. కాగా, డీఎస్సీని ఆన్‌లైన్‌లో నిర్వహిస్తుండటంతో అనేక విడతల్లో పరీక్ష నిర్వహించాల్సి వస్తుంది. ముఖ్యంగా ఎస్జీటీ పోస్టులకు సంబంధించిన పరీక్ష నిర్వహణకు వారం రోజుల సమయం పడుతోంది. దీంతో పరీక్షల ఫలితాలను నార్మలైజేషన్ చేసి విడుదల చేస్తున్నారు. ఈ సమస్య లేకుండా ఉండేందుకు రెండు, మూడు జిల్లాలకు ఒకేసారి పరీక్ష నిర్వహిస్తే ఎలా ఉంటుందని విద్యా శాఖ యోచిస్తోంది.

కేశవాపురం రిజర్వాయర్ కాంట్రాక్టు రద్దు

–రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

–టెండర్ల రద్దు తో దాదాపు రూ.2 వేల కోట్ల ఖర్చు ఆదా !..

హైదరాబాద్, నవంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: గోదావరి ఫేజ్ 2లో భాగంగా హైదరాబాద్ శివార్లలో గత ప్రభుత్వం తలపెట్టిన కేశవాపురం రిజర్వాయర్ టెండర్ల విషయంలో సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. 2017లో ఇచ్చిన కేశవాపురం కాంట్రాక్టును రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గోదావరి జలాలను కొండపోచమ్మసాగర్ నుంచి కేశవాపురం రిజర్వాయర్‌కు అక్కడి నుంచి హైదరాబాద్‌కు తాగునీటి అవసరాల పేరిట గత ప్రభుత్వం ప్రాజెక్టును డిజైన్ చేసిన విషయం తెలిసిందే. మెఘా ఇంజనీరింగ్ కంపెనీకి ఇచ్చిన ఈ కాంట్రాక్టును రద్దు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవెలప్‌మెంట్ ఇంజనీరింగ్ విభాగం బుధవారం జీవో జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో కేశవాపురం రిజర్వాయర్.. అందులో భాగంగా చేపట్టే పనులకు అయ్యే దాదాపు రూ.2 వేల కోట్ల ఖర్చు ఆదా కానుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

7కొత్త ప్రతిపాదనలు

7అదే ఖర్చుతో గోదావరి ఫేజ్ 2 స్కీమ్‌ను మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల వరకు పొడిగించి, హైదరాబాద్ గ్రేటర్ సిటీ తాగునీటి అవసరాలకు తాగునీటిని అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. హైదరాబాద్‌కు 10 టీఎంసీల తాగు నీటిని సరఫరా చేయటంతో పాటు జంట జలాశయాలకు 5 టీఎంసీల నీటిని అందించేలా మల్లన్నసాగర్ నుంచి బహుళ ప్రయోజనాలుండేలా 15 టీఎంసీల నీటిని పంపింగ్ చేసే ప్రాజెక్టు చేపట్టాలని ఇటీవలే రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. త్వరలోనే ఈ పనులకు టెండర్లు పిలవాలని హైదరాబాద్ వాటర్ బోర్డ్ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

7ఆరేళ్లు అయినా...

7పాత టెండర్ల ప్రకారం ఎల్లంపల్లి నుంచి వచ్చే గోదావరి నీళ్లను మల్లన్నసాగర్ నుంచి కొండపోచమ్మ సాగర్‌కు అక్కడి నుంచి లిఫ్ట్ చేసి కేశవాపురం చెరువును నింపుతారు. కేశవాపురం చెరువును 5 టీఎంసీల నీటిని నిల్వ చేసే రిజర్వాయర్‌గా నిర్మించనున్నారు. అక్కడి నుంచి ఘన్‌పూర్ మీదుగా హైదరాబాద్‌కు 10 టీఎంసీల తాగునీటి అవసరాలకు సరఫరా చేసేలా ప్లాన్‌ను సిద్ధం చేశారు. అయితే ఆరేండ్లై పనులు ప్రారంభంకానీ పరిస్థితి. భూసేకరణ చిక్కులతో పాటు అనాలోచితమైన అలైన్మెంట్ కారణంగా పనులు ముందుకు సాగలేదు. గత ప్రభుత్వం అటవీ భూములు, రక్షణ శాఖ భూముల నుంచి ప్రాజెక్టును డిజైన్ చేయటం, ఎంచుకున్న పైపులైన్ రూట్ సరిగ్గా లేకపోవటంతో పనులు ముందుకు సాగలేదని రేవంత్ సర్కార్ చెబుతోంది. గత ప్రభుత్వం హయాంలో ఈ టెండర్లను మెఘా కంపెనీ దక్కించుకుంది. అయితే టెండర్లను దర్కించుకున్నప్పటికీ పనులు చేపట్టకుండా మేఘా కంపెనీ వదిలేసింది.

టెండర్లు రద్దు చేస్తూ...

2017 నాటి ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం పనులు చేపట్టలేమని.. 2024 ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం అంచనాలను సవరించాలని మెఘా కంపెనీ ఇటీవలే ప్రభుత్వానికి లేఖ రాసింది.

రేట్ల పెంపును తిరస్కరించటంతో పాటు ఇప్పటి వరకు పనులు చేపట్టని కారణంగా మెఘా కంపెనీకి కేటాయించిన టెండర్లను రద్దు చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తక్కువ ఖర్చుతో గ్రేటర్ సిటీకి తాగునీటి సరఫరాతో పాటు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నీటిని నింపేందుకు ఎక్కువ భాగం గ్రావిటీతో వచ్చేలా కొత్త అలైన్మెంట్ ప్రకారం పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకే రూ.55 కోట్లకు సంతకం పెట్టా: కెటిఆర్

హైదరాబాద్, నవంబర్ 7:రాష్ట్రానికి రూ. లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చినందుకు నాపై కేసు పెడతారా?'' అని బి ఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్ని కేసులు పెట్టినా.. కాంగ్రెస్ హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటానని చెప్పారు. ఫార్ములా–ఈ కారు రేస్ వ్యవహారంలో ఒప్పందం కుదరడానికి ముందే నిధులు చెల్లించడం.. అందులోనూ నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కరెన్సీ రూపంలో ఇవ్వడంపై విచారణ వేగవంతమైన నేపథ్యంలో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడుతూ,మోటర్ కార్ల రేసింగ్ క్రీడ ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిన క్రీడ అని అన్నారు. ఫార్ములా –1 మొదటి రేసింగ్ 1946లో ఇటలీలో జరిగిందని తెలిపారు. ఈ ఫార్ములా వన్ 24 రేసింగ్‌లు నిర్వహిస్తుంది.. భారతదేశం కూడా ఫార్ములా వన్ రేసింగ్ నిర్వహించేందుకు ఎదురు చూసిందని పేర్కొన్నారు.

2003లో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడే ఈ ఫార్ములా వన్ రేసింగ్ హైదరాబాద్‌లో జరగాలని ఎంతో కష్టపడ్డారు.. కానీ 2011లో ఉత్తరప్రదేశ్‌లో ఫార్ములా వన్ రేసింగ్ నిర్వహించారని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు 70, 608 కోట్ల రూపాయలతో కామన్వెల్త్ గేమ్స్ నిర్వహించారని కేటీఆర్ పేర్కొన్నారు. 2003లో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు రూ. 103 కోట్లతో హైదరాబాద్‌లో ఆఫ్రో ఏషియన్ గేమ్స్ నిర్వహించాన్నారు కెటిఆర్.. ఇలా క్రీడల కోసం రాష్ట్ర ప్రభుత్వాలు చాలా కోట్లు ఖర్చు పెడుతుందని తెలిపారు.

తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఫార్ములా వన్ రేసింగ్ వాళ్ళను తాను కలిశానని కేటీఆర్ అన్నారు. ఫార్ములా వన్ హైదరాబాద్‌లో నిర్వహించాలని అడిగితే వాళ్ళు తిరస్కరించారన్నారు.. దీనితో ఫార్ములా ఈ రేసింగ్‌ను తాను సంప్రదించానని చెప్పారు. హైదరాబాద్ రావాలని కొట్లాడి తీసుకొచ్చామని వివరించారు.. దీనివల్ల ఎలక్ట్రికల్ వెహికిల్‌లపై ఇంట్రస్ట్ పెరిగి అవకాశం ఉందని పేర్కొన్నారు. అందుకే ఫార్ములా ఈ రేసింగ్ కోసం 2022 ఆగస్టులో జీవో ఇచ్చామని.. దీనికి రూ. 35 నుంచి రూ. 40 కోట్లు ఖర్చు పెట్టామని తెలిపారు. అలాగే ప్రైవేట్ సంస్థ 100 కోట్ల ఖర్చు పెట్టిందని వెల్లడించారు.

దీనివల్ల రూ. 700 కోట్ల ఆదాయం తెలంగాణకు వచ్చిందని. ఎన్నో వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని కేటీఆర్ తెలిపారు. రూ. 100 కోట్ల పెట్టుబడి పెట్టిన గ్రీన్ కో నష్టం వచ్చిందని వెనక్కు తగ్గింది.. ఆ వెంటనే హెచ్ఎండీఏ లో ఉన్న అధికారి అరవింద్ కుమార్ తనను సంప్రదించారని పేర్కొన్నారు. రేసింగ్ కోసం ప్రభుత్వం నుంచే రూ. 55 కోట్లు ఇస్తామని చెప్పి తానే సంతకం పెట్టి ఇచ్చానని అన్నారు.

కేటీఆర్. దీనిలో అరవింద్ కుమార్‌కు ఎలాంటి ప్రమేయం లేదని తేల్చి చెప్పారు.. హెచ్ఎండీఏ నిధులు కాబట్టి కేబినెట్ ఆమోదం లేకుండానే విడుదల చేసే అవకాశం ఉందని అన్నారు. దీంతో తానే రూ. 55 కోట్లు విడుదల చేయమని సంతకం పెట్టానని కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్ పేరు ప్రపంచ వ్యాప్తంగా చాటేందుకు ఆ నిర్ణయం తీసుకున్నానని కేటీఆర్ చెప్పారు. కానీ తన ఇంట్లోకి డబ్బులు వస్తాయని రేవంత్ రెడ్డి సీఎం కాగానే క్యాన్సల్ చేశారని ఆరోపించారు. రేసు రద్దు చేసినందుకు రేవంత్‌రెడ్డి, సంబంధిత శాఖలపై కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. తాము బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేస్తే.. రేవంత్‌రెడ్డి బ్యాడ్ ఇమేజ్ తెస్తున్నారని ఫైర్ అయ్యారు.. ఇప్పుడు దానిపై ఏసీబీ కేసు పెడతాం అంటున్నారని అంటూ అసలు ఏసీబీ అంటే రేవంత్ రెడ్డికి మీనింగ్ తెలుసా అని ప్రశ్నించారు.

తనపై కేసు నమోదు కోసం రాజ్‌భవన్‌లో కాంగ్రెస్, బిజెపిలు ఒక్కటవుతున్నాయని ఆరోపించారు కెటిఆర్. ఆ రెండు పార్టీలు ఒక్కటై బిఆర్ఎస్ ను ఖతం చేసేందుకు యత్నిస్తున్నాయి. తనను విచారించేందుకు అనుమతివ్వడం గవర్నర్ విచక్షణపై ఆధారపడి ఉంటుందని చెప్పారు. . అటెన్షన్ డైవర్షన్ కోసం రేవంత్ రెడ్డి ఇవన్నీ చేస్తున్నారని కేటీఆర్ తెలిపారు. తనను అరెస్ట్ చేస్తే చేసుకోమన్నారు. రెండు మూడు నెలలు జైల్లో పెడితే హ్యాపీగా వెళతానని,.. హ్యాపీగా యోగా చేసుకొని పాదయాత్ర చే?స్తానని పేర్కొన్నారు. తనకు ఇప్పటి వరకు ఎలాంటి నోటీసులు రాలేదని కేటీఆర్ చెప్పారు.

ఇక సుంకిశాల ఘటనలో అవినీతి కేసు పెట్టాల్సి వస్తే కృష్ణారెడ్డి పై పెట్టాలని అన్నారు.. రూ.80 కోట్లు నష్టం జరిగిందని అధికారులు నివేదిక ఇచ్చారని అంటూ మేఘా కృష్ణారెడ్డి ఇంటిపైకి ఏసీబీని పంపే దమ్ము ఈ ప్రభుత్వానికి ఉందా? అని ప్రశ్నించారు. . అంతమేర ప్రభుత్వానికి నష్టం చేసిన మేఘాను బ్లాక్ లిస్టులో పెట్టే దమ్ముందా?'' అని రేవంత్ ను నిలదీశారు.

ఏపీలో అర్చకుల కనీస వేతనం 15 వేలు

హైదరాబాద్, నవంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ఆంధ్రప్రదేశ్‌లో దేవాలయాల్లో పనిచేసే అర్చకుల కనీస వేతనాలు పెంచుతున్నట్టు దేవాదా యశాఖ మంత్రి రామనారాయణరెడ్డి తెలిపారు. ఏపీలో అర్చకుల కనీస వేతనం 15 వేలకు పెరుగుతుంది. దీంతో 3,208 మంది అర్చకులకు లబ్ధిచేకూరనున్నది.

కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదు

కులగణనతో బీసీలకు ఎలాంటి లబ్ధి జరుగుతోందో శ్వేతపత్రం విడుదల చేయాలి

బీసీ డిక్లరేషన్ ద్వారా ప్రజలకు ఇచ్చిన 21 అమలు చేయాలి

మైనార్టీ రిజర్వేషన్లు ఎత్తివేయకుండా బీసీలను కుల గణన పేరుతో మోసం

కులగణన గురించి మాట్లాడే నైతిక హక్కు రాహుల్ కు ఉందా?

కుల గణనపై ఓపెన్ డిబేట్ ముఖ్యమంత్రి సిద్ధమా..?

రాహుల్ గాంధీది ఏ కులమో, ఏ మతమో చెప్పాలి

బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ నవంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రాహుల్ గాంధీ పై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు .బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. బీసీ డిక్లరేషన్ ద్వారా ప్రజలకు ఇచ్చిన 21 అమలు చేయాలని డిమాండ్ చేశారు. కులగణన విషయంలో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుల సర్వే నిర్వహించిన కేసీఆర్ ఆ వివరాలు ఎందుకు బయట పెట్టడం లేదని ప్రశ్నించారు. కులగణన ద్వారా బీసీలకు ఏ విధంగా న్యాయం చేస్తారో చెప్పాలని అడిగారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పది మంది మంత్రుల్లో కేవలం ఇద్దరు బీసీలకు మాత్రమే అవకాశం ఇచ్చారని అన్నారు. మంత్రి వర్గంలో 42 శాతం బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లతో 31 మంది మైనార్టీలు గెలిచారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం చేతిలో ఉన్న మైనార్టీ రిజర్వేషన్లు ఎత్తివేయకుండా బీసీలను కుల గణన పేరుతో మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కులగణనతో బీసీలకు ఎలాంటి లబ్ధి జరుగుతోందో శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు.స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కులగణన చేపడుతున్నారా? రూ.20 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులను ప్రభుత్వం విడుదల చేయాలి. సమగ్ర సర్వే పేరుతో గతంలో కేసీఆర్ మోసం చేస్తే, కులగణన పేరుతో రేవంత్ సర్కార్ మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తోంది. ఇటీవల రాష్ట్రానికి రాహుల్ గాంధీ వచ్చారు. ఆయనకు కులగణన గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా? కుల గణనపై ఓపెన్ డిబేట్కు ముఖ్యమంత్రి సిద్ధమా..? అందులో పాల్గొనేందుకు ఎక్కడికి రమ్మంటారో ఆయన చెప్పాలి" అని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సవాల్ విసిరారు.'అసలు రాహుల్ గాంధీది ఏ కులమో, ఏ మతమో చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ తాత పేరు ఫిరోజ్ జహంగీర్ గాంధీ. రాహుల్ హిందువో.. ముస్లిమో చెప్పాలి. ఫిరోజ్ జహంగీర్ గాంధీ మనవడు రాహుల్ జహంగీర్ గాంధీ కావాలి కదా' అని అన్నారు. రాజకీయాల్లో ఉన్న రాహుల్ తన కులం, మతం ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ ఈ రిజర్వేషన్లు ఎత్తివేస్తామని కీలక ప్రకటన చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీలకు ఖచ్చితంగా న్యాయం చేస్తుందని హామీ ఇచ్చారు.

వలంటీర్లకూ..మేలు చేస్తాం - పవన్ కల్యాణ్ భరోసా

–పంచాయితీ నిధులను జగన్ మింగేశారు

–అయిదేళ్లలో గ్రామ సీమలు పూర్తిగా మారిపోవాలి

–త్వరలోనే కావాల్సిన నిధులు అందజేస్తాం

–సర్పంచ్‌లను గ్రామ ప్రథమ పౌరులుగా గుర్తిస్తాం

–గ్రామాలు స్వయం సమృద్ధిగా ఎదగాలి

–సర్పంచ్‌ల సమావేశంలో ఉపముఖ్యమంత్రి పవన్

అమరావతి, నవంబర్ 7:గత ప్రభుత్వం మోసం చేసిన వలంటీర్లకు మేలు చేయాలనే ఆలోచలతోనే కూటమి ప్రభుత్వం ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అయితే.. వాళ్లు ఉద్యోగంలో ఉంటే రద్దు చేయవచ్చని, కానీ వాళ్లు అసలు వ్యవస్థలోనే లేరని చెప్పారు. ఇదో సాంకేతిక సమస్య అని. దీన్ని అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. అమరావతిలోని డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో సర్పంచ్ సంఘాల ప్రతినిధులతో గురువారం పవన్ కళ్యాణ్ సమావేశం అయ్యారు. సర్పంచుల సంఘం అధ్యక్షుడు బాబూ రాజేంద్రప్రసాద్‌తో పాటు వివిధ జిల్లాల నుంచి సర్పంచ్‌లు వచ్చారు. ఈ సందర్భంగా వలంటీర్ వ్యవస్థను రద్దు చేయాలని సర్పంచులు విజ్ఞప్తి చేశారు.. దీనిపై స్పందించిన పవన్ ఉద్యోగాల్లో లేని వాళ్ల గురించి ఏం నిర్ణయం తీసుకోవాలో ఆలోచిస్తామని అన్నారు..

మాది చేతల ప్రభుత్వం

దేశంలో 70శాతం ప్రజలు పల్లెల్లోనే ఉంటారని.. గ్రామాలను బలోపేతం చేస్తూ గాంధీ సిద్ధాంతాలను ముందుకు తీసుకువెళ్లాలనే ఆకాంక్షతోనే తాము ఉన్నామని ఉపముఖ్యమంత్రి పవన్ అన్నారు. మాటలతో కాకుండా చేతలతోనే తమ ప్రభుత్వం పని తనం చూపుతుందని తెలిపారు. సర్పంచ్‌లు ఇచ్చిన 16 డిమాండ్స్‌లో కీలకమైన వాటిని గుర్తించి వాటిని పూర్తి చేశామన్నారు. కేరళలో పని చేస్తున్న అధికారి కృష్ణతేజను డిప్యూటేషన్ మీద తీసుకువచ్చామని తెలిపారు. ఆయన సహకారం వల్లే నేడు గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేస్తున్నట్లు తెలిపారు. తన పేషీలో ప్రజలకు మేలు చేద్దామనే ఆకాంక్ష ఉన్న అధికారులు ఉండటం అదృష్టమన్నారు.

ఎంపీ ల్యాడ్స్‌తో కమ్యూనటీ హాల్స్ ..

ఎంపీ ల్యాడ్స్ ఫండ్స్ ద్వారా కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలు పూర్తి చాలని తనని కోరారని.. ట్రైనింగ్ సెంటర్ కూడా నిర్మాణం చేసే విధంగా అవసరమైన స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఇక గ్రామాలలో నరేగా పథకం కింద రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలని సర్పంచ్ లను కోరారు. ఇప్పటికే దీనిపై పల్లె వనాలు పేరుతో ఆలోచన చేస్తున్నామని తెలిపారు. సర్పంచ్‌లకు ప్రథమ పౌరుల స్థానం ఇవ్వాలని అప్పు

హైడ్రాతో కబ్జాలు చేసే బి ఆర్ ఎస్ నాయకుల రియల్ ఎస్టేట్ పడిపోయింది..

-అందుకే వారికి కడుపు మంట..

-టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి

హైదరాబాద్ నవంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్):.కబ్జాలు చేసే బి ఆర్ ఎస్ నాయకుల రియల్ ఎస్టేట్ మాత్రమే పడిపోయిందని టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి అన్నారు బుదవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఇటీవల కేటీఆర్ తన బీఆర్ఎస్ నాయకులతో పాటు కొందర్ని రియల్ఎస్టేట్ వ్యాపారులంటూ 150 మంది కలిసి మీటింగ్ పెట్టాడు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రియల్ఎస్టేట్ పరుగులు పెట్టిందని హైడ్రా వచ్చినతర్వాత రియల్ఎస్టేట్ పడిపోయిందని అంటున్నారని కాని చెరువుల కబ్జాలు ఆగితే రియల్ఎస్టేట్ ఎందుకు పడిపోతుందని ప్రశ్నించారు. రియల్ఎస్టేట్ వ్యాపారానికి చెరువుల .కబ్జాలకు సంబందమేమితని ప్రశ్నించారు. హైడ్రా పనితీరుతో చెరువుల కబ్జాలను ఆపడంప్రజలకి వివాద రహిత స్థిరాస్తి లభించే అవకాశం పెరుగుతుందన్నారు.మీ కబ్జాలు, అక్రమాలు, అధికార దుర్వినియోగం ఆగిపోయాయి కాబట్టి..మీ రియల్ఎస్టేట్ వ్యాపారాలు దెబ్బతిన్నాయన్నారు.ఇళు కొనుక్కోవాలనుకునే ప్రజలు ధైర్యంగా కొనుక్కుంటున్నారునిజాలు దాచి అమ్మినపుడు వివాదాలు తలెత్తుతాయి అది చెరువు అయినా, ప్రభుత్వ భూమి అయినా? స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో రికార్డులను పరిశీలిస్తే మీకు తెలుస్తుందన్నారు.

జులైలో 23,507, ఆగష్టులో 41,704 ఉన్న రెసిడెన్షియల్ రిజిస్ట్రేషన్ అప్లికేషన్లు, సెప్టెంబర్ నెలలో 83,090 వరకు పెరిగాయి అంటే జూలై కి సెప్టెంబర్ కి 273% పెరిగిందన్నారు.రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ సమస్య అయినా నిరుద్యగుల సమస్య అయినా కేవలం బి ఆర్ ఎస్ పార్టీలోనే ఉన్నాయి 10 నెలల్లో 50 వేల కొలువులు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందిబీఆర్ఎస్ నేతలు నిరుద్యోగులు అయినందుకు వారికి సమస్యలున్నట్లున్నాయినిరుద్యోగులకు ఉద్యోగాలు రాకుండా కేటీఆర్ 50 లక్షలు ఖర్చు చేసి మరి సుప్రీమ్ కోర్టు లో కొలువులు ప్రాజెక్టులు హైడ్రా మూసి ప్రక్షాళన ఆపాలని కేటీఆర్ శత విధాల ప్రయత్నిస్తున్నాడన్నారు. నిజానికీ, గత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలలతో పోలిస్తే, ఈ సంవత్సరం 3% రెవిన్యూ అధికంగా వచ్చింది.గత ప్రభుత్వంలో అక్రమంగా చెరువులలో ఇళ్లు కట్టుకునేందుకు అనుమతులు ఇస్తే..అక్రమ లేఅవుట్లలో పేదలు మోసపోయారన్నారు.కేటీఆర్ పాదయాత్ర కాదు అరిచేతులతో యాత్ర చేసినా..పొర్లు దండాలు పెట్టిన బీఆర్ఎస్‌ను ప్రజలు క్షమించరన్నారు.వారు మాపై బురద జల్లిన, ప్రజలు నమ్మరని,నిజాలతో మీ బట్టలు ఉడదీస్తం.లక్ష కోట్లు ఖర్చుపెట్టి కాళేశ్వరం కూలగొట్టినవాళ్లకు ప్రాజెక్టులు ఎందుకు ఇవ్వలేదు అని కేటీఆర్ అంటున్నారుఆ కంపెనీలు బీఆర్ఎస్‌కు కమిషన్‌లు ఇచ్చారు కాబట్టి వారికి ఇచ్చారేమో..మా ప్రభుత్వం ఏదైనా పారదర్శకంగా చేస్తాంఒక కార్పొరేట్ కంపెనీ వచ్చి పెట్టుబడులు పెడతాం అంటే... మేం స్వాగతిస్తాం ప్రజలకు మేలు చేస్తే తప్పకుండా తీసుకుంటామన్నారు.ప్రజలకు సంబంధించింది తీసుకుపోతాం అంటే ఒప్పుకోమని స్పష్టం చేసారు.

ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవకుండా సాయమందించే పీఎం - విద్యాలక్ష్మి పథకానికి కేబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబర్ 7:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పీఎం విద్యాలక్ష్మి పథకానికి ఆమోద ముద్ర వేశారు. ప్రతిభావంతులైన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత విద్యకు దూరం కాకుండా ఈ నూతన కేంద్ర ప్రభుత్వం పథకం సహకారం అందిస్తుంది. జాతీయ విద్యా విధానం-2020 నుంచి ఆవిర్భవించిన మరో ముఖ్యమైన కార్యక్రమమే ఈ పీఎం విద్యాలక్ష్మి పథకం. ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థల్లో చదివే ప్రతిభావంతులైన విద్యార్థులకు అవసరమైన ఆర్థికసాయాన్ని ఈ పథకం అందిస్తుంది. అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటించే ఉన్నత విద్యా సంస్థ (క్యూహెచ్ఐఈలు)ల్లో ప్రవేశం సాధించిన విద్యార్థులు ట్యూషన్ ఫీజు, కోర్సుకు సంబంధించిన ఇతర ఖర్చులకు అయ్యే పూర్తి మొత్తాన్ని బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి హామీ రహిత రుణం పొందేందుకు అర్హులు. సరళమైన, పారదర్శకమైన పూర్తి స్థాయి డిజిటల్ వ్యవస్థ ద్వారా ఈ పథకాన్ని నిర్వహిస్తారు.

ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో- మొత్తంగా, విభాగాల వారీగా, డొమైన్ల వారీగా 100 లోపు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు పొందిన విద్యాసంస్థలూ, 101-200 వరకు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు సాధించిన రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడిచే విద్యాసంస్థలూ, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని అన్ని ఉన్నత విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులూ- ఈ పథకానికి అర్హులు. ప్రతి ఏటా విడుదలయ్యే తాజా ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల ఆధారంగా ఈ జాబితా మారుతూ ఉంటుంది. ఈ ఏడాది అర్హత గల 860 క్యూహెచ్ఈఐల్లో ఈ పథకం ప్రారంభమవుతుంది. 22 లక్షల కంటే ఎక్కువ మంది రుణం అవసరమైన విద్యార్థులు పీఎం-విద్యాలక్ష్మి ప్రయోజనాలను పొందగలుగుతారు.

ప్రతి విద్యార్థికి రూ. 7.5 లక్షల వరకు రుణం లభిస్తుంది. ఈ మొత్తంలో 75 శాతం క్రెడిట్ గ్యారెంటీ లభిస్తుంది. ఇది ఈ పథకం ద్వారా విద్యార్థులకు రుణాలు అందించేలా బ్యాంకులకు తోడ్పాటు అందిస్తుంది.

దీనికి అదనంగా, కుటుంబ వార్షికాదాయం రూ. 8 లక్షల లోపు ఉండి, ఇతర ప్రభుత్వ ఉపకార వేతనాలు, వడ్డీ రాయితీ పథకాలు పొందేందుకు అర్హత లేని వారికి, మారటోరియం కాల వ్యవధిలో 10 లక్షల వరకు ఉన్న రుణానికి 3 శాతం వడ్డీ రాయితీ లభిస్తుంది. ప్రతి ఏటా లక్ష మందికి ఈ వడ్డీ రాయితీ అందిస్తారు. ఈ విషయంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో టెక్నికల్, ప్రొఫెషనల్ కోర్సుల్లో చేరిన వారికి ప్రాధాన్యమిస్తారు. 2024-25 నుంచి 2030-31 వరకు రూ.3,600 కోట్లు కేటాయింపుల ద్వారా 7 లక్షల మంది కొత్త విద్యార్థులకు ఈ వడ్డీ రాయితీ ద్వారా లబ్ధి చేకూరుతుందని అంచనా. సరళమైన విధానంలో అన్ని బ్యాంకులు ఉపయోగించేలా ఉన్నత విద్యా శాఖ రూపొందించిన 'పీఎం-విద్యాలక్ష్మి' ఏకీకృత పోర్టల్ ద్వారా విద్యారుణాలు, వడ్డీ రాయితీలకు దరఖాస్తు చేసుకోవాలి. వడ్డీ రాయితీ చెల్లింపులు- ఈ-ఓచర్, సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) వాలెట్ల ద్వారా చేస్తారు.

దేశంలోని యువతకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించడంతో పాటు విద్య, ఆర్థిక రంగాల్లో గత దశాబ్దంలో భారత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల పరిధిని ఈ పీఎం విద్యాలక్ష్మి పథకం మరింత విస్తరిస్తుంది. ఇది ఉన్నత విద్యా విభాగం అమలు చేస్తున్న పీఎం-యూఎస్పీలో అంతర్భాగమైన కేంద్ర ప్రభుత్వ వడ్డీ రాయితీ (సీఎస్ఐఎస్), విద్యా రుణాలకు క్రెడిట్ గ్యారంటీ ఫండ్ స్కీమ్ (సీజీఎఫ్ఎస్ఈఎల్) పథకాలకు అనుబంధ పథకంగా పనిచేస్తుంది. కుటుంబ వార్షికాదాయం 4.5 లక్షల వరకు ఉండి గుర్తింపు పొందిన విద్యాసంస్థల నుంచి టెక్నికల్ లేదా ప్రొఫెషనల్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు పీఎం-యూఎస్పీ, సీఎస్ఐఎస్ ద్వారా రూ.10 లక్షల వరకు ఉన్న విద్యా రుణాలకు మారటోరియం కాల వ్యవధిలో పూర్తి వడ్డీ రాయితీ లభిస్తుంది. తద్వారా పీఎం విద్యాలక్ష్మి, పీఎం - యూఎస్పీ సంయుక్తంగా అర్హులైన విద్యార్థులందరికీ నాణ్యతా ప్రమాణాలు పాటించే, గుర్తింపు పొందిన విద్యాసంస్థల్లో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాన్ని అందిస్తాయి.

సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం స్విమ్మింగ్ పోటీల విజేతలు

హైదరాబాద్ నవంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్); తెలంగాణ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 19 బాల బాలికలకు 68వ ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలు సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగాయి. ఈ పోటీలలో పలు రాష్ట్రాల నుంచి 50 మంది పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని జాతీయస్థాయికి ఎంపిక చేశారు..ఈస్ స్విమ్మింగ్ పోటీలలో గెలుపొందిన విజేతలను నిర్వాహకులు ప్రకటించారు. 50 మీటర్ల ఫ్రీ స్టైల్ విభాగంలో... బార్గావ్ రాం (హైదరాబాద్(, సిహెచ్ మహేందర్ రావు (రంగారెడ్డి) అబ్దుల్ రషీద్ (హైదరాబాద్) గెలుపొందారు.బాలికల ఫ్రీ స్టైల్ విభాగంలో... జిజ్ఞా చౌదరి (హైదరాబాద్), సుహానా ఖాన్ (హైదరాబాద్), మాగ్న గుండు (హైదరాబాద్)గెలుపొందారు అలాగే 50 మీటర్ల ఫ్రీ స్టైల్ విభాగంలో.. వి. నిఖిల్ (రంగారెడ్డి) హర్షరాజ్ (హైదరాబాద్), హమర్ అంజా (రంగారెడ్డి) మహేందర్ రావు(రంగారెడ్డి), బుక్ ఆర్య చంద్ర (వరంగల్) గెలుపొందారు.... 50 మీటర్ల బ్రీస్ట్ స్టైల్ బాలుర విభాగంలో సైకథ్ చటర్జీ (రంగారెడ్డి) హర్షరాజ్ (హైదరాబాద్) జస్వంత్ (వరంగల్) బాలికలు బ్యాక్ స్ట్రోక్ విభాగంలో శ్రీ జై ని (రంగారెడ్డి) జిజ్ఞా చౌదరి, శ్రేయ శర్మ (హైదరాబాద్) గెలుపొందారు. ఫెడరేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి బిక్యా నాయక్, స్విమ్మింగ్ కోచ్ సంజయ్ పాల్గొన్నారు.

పల్లె ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం.. ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఆదిలాబాద్, నవంబర్ 7:పల్లె ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్ అన్నారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ధర్మారం గ్రామంలో గురువారం నూతనంగా రూ.20లక్షల నిధులతో నిర్మించనున్న పల్లె దవఖాన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ దవాఖానాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ప్రజారోగ్యానికి ప్రభుత్వం గతంలో ఎన్నడూలేని విధంగా పెద్దపీట వేస్తుందని ఆయన చెప్పారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం హాలులో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆదివాసీలకు 13మంది లబ్ధిదారులకు రూ.1లక్ష 95వేల చెక్కులను, మండలంలోని 50 మంది లబ్ధిదారులకు రూ.10,40,500.00 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని ఇందనవల్లిలో డీసీఎంఎస్ ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎ.టి.డబ్ల్యూ.ఓ పురుషోత్తం, స్థానిక తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డి, ఎంపీడీఓ శశికళ, ఎంపీఓ జలంధర్, పొనకల్ పి.ఎ.సి.ఎస్ చైర్మన్ అల్లం రవి, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి తెలంగాణ సంస్థాగత ఎన్నికలసన్నాహక సమావేషాన్ని ప్రారంబిస్తున్న ఈటెల

హైదరాబాద్ నవంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బిజెపి తెలంగాణ సంస్థాగత ఎన్నికల కోసం సికింద్రాబాద్ లోని రాజరాజేశ్వరి గార్డెన్ లో గురువారం పార్టీ కార్యకర్తలను సిద్ధం చేయడానికి కేంద్ర మంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అధ్యక్షతన సంస్థాగత ఎన్నికల పర్వం-2024, రాష్ట్రస్థాయి కార్యశాల కార్యక్రమాన్ని జ్యోతిని విలిగించి ప్రారంబిస్తున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్.

కొత్త ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలకు సంపూర్ణ సహాయ సహకారాలు

- వైద్య విద్య డైరెక్టర్ డాక్టర్ వాణి

హైదరాబాద్ నవంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: వివిధ జిల్లాలలో క్రొత్త ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల ప్రిన్సిపాల్ చార్జి తీసుకున్న తరువాత అందరూ కలిసి వైద్య విద్య డైరెక్టర్ డాక్టర్ వాణిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లిల్లి మేరి కొత్త ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలకు ప్రభుత్వ బిల్డింగులను కేటాయించాలని, ఆయా ప్రాంతాలలో ప్రభుత్వ బిల్డింగ్ లేని చోట ప్రవేట్ బిల్డింగులను కేటాయించాలని మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ గారిని కోరారు. దీనితోపాటు అధ్యాపకులను మరియు సిబ్బందిని కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ వాణి మాట్లాడుతూ కొత్త ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ను కలిసిన వారిలో సంపూర్ణ, రీణ, స్వరాజ్య, అనిత గ్రేస్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి ఇంటి కుటుంబ సర్వే ఎన్యూమారేటర్ అధికారులకు ప్రజలు సహకరించాలి

-నవాబుపేట్ మండల ఉపాధ్యక్షులు మీనపల్లి శివప్రసాద్

హైదరాబాద్ నవంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వొస్తే బీసీ కులగనన లో భాగంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరిపించితమన్నా మాటను నిలబెట్టుకున్నారని నవాబుపేట్ మండల ఉపాధ్యక్షులు మీనపల్లి శివప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ అన్నారు. గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ జనాబా నిష్పతి ప్రకారం బీసీ రిజర్వేషన్ లు కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి ఈనెల ఆరో తేదీ నుంచి ఇంటి ఇంటి కుటుంబ సర్వే జరిపించి నెల రోజుల్లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరిందని తెలిపారు. గ్రామాల్లోకి ఇంటి ఇంటి కుటుంబ సర్వే చేయడానికి ఎన్యూమారేటర్ అధికారులు వొస్తున్నారు కావున వారికి మనము సహకరిచి ఆధార్,రేషన్, పట్టాదార్ పాస్ బుక్, ఇతర మనదగ్గర ఉన్నవి చెప్పండి మనగ్రామంలో ఎవరైనా వేర ప్రాంతంలో ఉంటే సమాచారం ఇచ్చి రపించాలని వారు విజ్ఞప్తి చేసారు. బీసీ కులగననకు రాజకీయలకు అతీతంగా సహకరించాలని వారు కోరారు. బీసీ ల కులగనన వలన విద్య ఉపాధి వైద్యం రాజకీయ సామాజిక ఎన్నో ఉపాధి అవకాశాలు పొందుతారు కావున గ్రామాల్లో ఉండే కాంగ్రెస్ నాయకులు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఈ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ , యాదగిరి , వెంకట్ , దర్శన్ పాల్గొన్నారు.

సమగ్ర కులగణనకు సహకరించండి

- కాంగ్రెస్ నేత బమ్మిడి శ్రీనివాస్ యాదవ్

ఖమ్మం, నవంబర్ 7: (నేటినిజం ప్రతినిధి): సమగ్ర కుల గణనకు నిజాయితీగా వివరాలు ఇచ్చి ప్రభుత్వానికి సహకరించాలని కాంగ్రెస్ పార్టీ ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తుందన్నారు. బీసీ, కులగణన నిర్వహించి ఆయా కులాలకు సరిపడే విధంగా నిధులు కేటాయించాలన్నది ప్రభుత్వ నిర్ణయమని, ఈమేరకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ప్రజలు నిజాయితీగా వారి వారి వివరాలను సర్వే కోసం వచ్చే అధికారులకు తెలియజేయాలని కోరారు. ఇందులో ఏ రాజకీయ జోక్యం లేదని, ప్రజలు అధికారులకు సహకరించడం ద్వారా సర్వే సకాలంలో పూర్తి కావడంతో పాటు ప్రజలకు మేలు జరుగుతుందని, పథకాల అమలు ప్రభుత్వానికి సులభతరం అవుతుందని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తూ వైసీపీ కీలక నిర్ణయం

అమరావతి నవంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తూ వైసీపీ కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీలో గుంటూరు-కృష్ణా, ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. ఈ సందర్భంగా వైసీపీ కూడా ఎన్నికలకు సన్నద్ధం అవుతుండగా సడెన్‌గా రెండు జిల్లాల్లో ఎన్నికలను బైకాట్ చేస్తున్నట్లు వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి పేర్నినాని ప్రకటించడం సంచలనంగా మారింది.రాష్ట్రంలో శాంతియుత వాతావరణం లేదని, తమ నేతలను,కార్యకర్తలను అక్రమ కేసులతో వేధిస్తున్న పరిస్థితుల్లో బైకాట్ నిర్ణయం తీసుకున్నామని పేర్నినాని గురువారం తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఏపీలో అప్రజాస్వామిక పాలన కొనసాగుతుందని, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వాపోవడం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులకు అద్దం పడుతుందని వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో అత్యంత దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటుందని ఆరోపించారు. అప్రజాస్వామికంగా పోలీసులను అడ్డంగా పెట్టి వైసీపీ రాజకీయ నాయకులపై వేధింపులకు పాల్పడుతున్న దృష్ట్యా వైసీపీ ఎమ్మెల్సీ పోటీ నుంచి దూరంగా ఉంటున్నట్లు తెలిపారు.

వైసీపీ శ్రేణులకు చంద్రబాబు స్ట్రాంగ్ వార్నింగ్

అమరావతి నవంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్).: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వైసీపీ శ్రేణులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. సోషల్ మీడియా ద్వారా అడ్డు, అదుపులేకుండా ఆడపిల్లల వ్యక్తిగత విషయాలపై విష ప్రచారం చేస్తున్న వారిని ఎట్టి పరిస్థితుల్లో వదలిపెట్టేది లేదని హెచ్చరించారు. సోమవారం గుంటూరు జిల్లా తాళ్లాయపాలెంలో పలు విద్యుత్ ప్రాజెక్టుల ప్రారంభం, శంకుస్థాపనల్లో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభల్లో ఆయన మాట్లాడారు.ఏపీలో సోషల్ మీడియాకు అడ్డుఅదుపు లేకుండా పోయిందని , మధమెక్కి విచ్చలవిడిగా వ్యవహరిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, హోంమంత్రి అనిత, ఎమ్మెల్యేలు , రాష్ట్రంలోని మహిళలపై సోషల్ మీడియా ద్వారా పోస్టింగులు పెట్టడాన్ని తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంటున్నామని పేర్కొన్నారు.దేశంలో ఉన్న చట్టాలపై అవగాహన పెంచుకుని చట్టాలను పకడ్బందీగా తయారు చేసి, ప్రజాస్వామ్య పద్ధతిలో చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఏ రాజకీయ పార్టీ అయినా హుందాతనంతో ఉండాలని , గౌరవంగా రాజకీయాలు చేయాలని సూచించారు. దానికి భిన్నంగా వైసీపీ శ్రేణులు ఆడపిల్లల జోలికి వస్తే వదలిపెట్టబోమని హెచ్చరించారు. ఎక్కడ వాతా పెట్టాల్లో అక్కడ పెడితేనే దారిలోకి వస్తారని అన్నారు.నేరస్థులు రాజకీయ ముసుగులో ఘోరాలు, నేరాలు చేస్తూ నేడు వారే ప్రజాస్వామ్యమంటూ గగ్గోలు పెడుతుండడం అన్యాయమని పేర్కొన్నారు. కరుడు గట్టిన నేరస్థుడు అధికారంలో ఉంటే ఎలాంటి ఘోరాలు జరుగుతాయో ఆలోచించుకోవాలని సూచించారు. రాజకీయాల్లో నాతో ఆటలాడుకుంటే వారిని వదలి పెట్టే ప్రసక్తే లేదని అన్నారు.

పోలీసులు అప్పర్‌హ్యాండ్‌లా ఉండాలి

రాష్ట్రంలో జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు పోలీసులు ఎప్పుడూ కూడా అప్పర్ హ్యాండ్‌గా ఉండాలని చంద్రబాబు సూచించారు. నేరస్థులే పోలీసుకంటే మెరుగ్గా ఉంటే రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య వస్తుందని అన్నారు. నాగరికత ప్రపంచంలో శాంతి భద్రతలు ఉంటేనే అభివృద్ధికి సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. రాయలసీమ, పల్నాడు జిల్లాలో ఫ్యాక్షనిస్టును అరికట్టానని వివరించారు.

భారత ఆహార సంస్థలో రూ.10,700 కోట్లు ఈక్విటీకి కేంద్ర మంత్రివర్గం

న్యూఢిల్లీ, నవంబర్ 7:ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సిసిఇఎ) 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత ఆహార సంస్థ (ఎఫ్సీఐ)కు మూలధన పెట్టుబడి కోసం రూ. 10,700 కోట్ల ఈక్విటీని సమకూర్చడానికి ఆమోదం తెలిపింది. వ్యవసాయ రంగానికి ఊతమివ్వడంతో పాటు దేశవ్యాప్తంగా రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ వ్యూహాత్మక చర్య రైతులకు మద్దతు ఇవ్వడానికి, దేశ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వ స్థిరమైన నిబద్ధతకు నిదర్శనం.

1964లో రూ.100 కోట్ల అధీకృత మూలధనం, రూ.4 కోట్ల ఈక్విటీతో ఎఫ్ సీఐ తన ప్రయాణాన్ని ప్రారంభించింది. క్రమంగా ఎఫ్సీఐ కార్యకలాపాలు విస్తరించడంతో, అధీకృత మూలధనం రూ.11,000 కోట్ల నుండి 2023 ఫిబ్రవరిలో రూ. 21,000 కోట్లకు పెరిగింది. 2019-20 ఆర్థిక సంవత్సరంలో రూ.4,496 కోట్లుగా ఉన్న ఎఫ్సీఐ ఈక్విటీ 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.10,157 కోట్లకు పెరిగింది. ఇప్పుడు, భారత ప్రభుత్వం గణనీయమైన మొత్తంలో సమకూర్చిన రూ.10,700 కోట్ల ఈక్విటీ ఎఫ్సీఐని ఆర్థికంగా మరింత బలోపేతం చేస్తుంది ఇంకా సంస్థలో మార్పుల కోసం చేపట్టిన కార్యక్రమాలకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుంది.

కనీస మద్దతు ధర (ఎంఎస్ పీ)కు ఆహార ధాన్యాల సేకరణ, వ్యూహాత్మక ఆహార ధాన్యాల నిల్వల నిర్వహణ, సంక్షేమ పథకాల కింద ఆహార ధాన్యాల పంపిణీ, మార్కెట్లో ఆహార ధాన్యాల ధరల స్థిరీకరణ ద్వారా? దేశ ఆహార భద్రతలో ఎఫ్సీఐ కీలక పాత్ర పోషిస్తోంది.

ఈక్విటీ సమీకరణ ఎఫ్సీఐ తన విధిని సమర్థవంతంగా అమలు చేయడంలో నిర్వహణ సామర్థ్యాలను పెంచడానికి కీలకమైన అడుగు. ఎఫ్సీఐ తక్షణ ఆర్థిక అవసరాల కోసం స్వల్ప కాలిక రుణాలపై ఆధారపడుతోంది. ఇప్పుడు లభించే ఈక్విటి సంస్థ వడ్డీ భారాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా భారత ప్రభుత్వ సబ్సిడీని కూడా తగ్గిస్తుంది.

ఎంఎస్ పీ ఆధారిత సేకరణ, ఎఫ్సీఐ నిర్వహణ సామర్థ్యాలలో పెట్టుబడి అనే రెండు అంశాలలో ప్రభుత్వ నిబద్ధత రైతుల సాధికారత, వ్యవసాయ రంగం బలోపేతం, ప్రజలకు ఆహార భద్రత అందించే దిశగా సహకార ధోరణిని ప్రతిబింబిస్తుంది.

ఎలా మంత్రి అయ్యాడోనంటూ పవన్‌కల్యాణ్‌పై వైఎస్ జగన్ ఘాటు వ్యాఖ్యలు

అమరావతి నవంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్) : ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌పై (వైసీపీ అధ్యక్షుడు , మాజీ సీఎం వైఎస్ జగన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసలు మంత్రిగా ఎలా అయ్యారోనని, ఇంతకు ఆయనకు తెలివి ఉందా లేదోనని పేర్కొన్నారు. తాడేపల్లి నివాసంలో గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల సరస్వతి సిమెంట్ కంపెనీ భూముల పరిశీలించి చేసిన పవన్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.సరస్వతి భూముల్లో ఎలాంటి ఆక్రమణలు లేవని స్వయానా తహసీల్దార్ ప్రకటించారని వెల్లడించారు. అధిక ధర చెల్లించి రైతుల వద్ద భూములను కొనుగోలు చేశానని వివరించారు. పర్యావరణశాఖకు మంత్రిగా ఉండి వాస్తవాలు తెలుసుకోకుండా భూముల లీజు గురించి తప్పుగా మాట్లాడడం దౌర్భాగ్యకరమని ఎద్దేవా చేశారు. 2014లోనే కేంద్రం భూముల లీజును 50

ఇండియన్ నేవీ క్విజ్ 'థింక్ 2024' సెమీ ఫైనల్స్, ఫైనల్స్ నిర్వహణకు సన్నాహాలు పూర్తి

న్యూఢిల్లీ, నవంబర్ 7:భారతీయ నౌకాదళం నిర్వహిస్తున్న 'థింక్-2024' క్విజ్ సెమీ ఫైనల్స్‌ను ఈ నెల 7న, ఫైనల్స్ ను ఈ నెల 8న ఏళిమలలోని ఇండియన్ నేవల్ అకాడమీ (ఐఎన్ఏ)లో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయి. గత జులై 15న రిజిస్ట్రేషన్ ప్రక్రియతో మొదలైన 'థింక్ 2024' క్విజ్ ముగింపు దశకు చేరుకుంటున్నది. అభివృద్ధి చెందిన భారతదేశం ('వికసిత్ భారత్') లక్ష్యాలకు అనుగుణంగా, యువతీ యువకులలో మేధో వికాసాన్ని కలిగించడానికి జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ క్విజ్... అతి పెద్ద క్విజ్ కార్యక్రమంగా పేరుతెచ్చుకొంది.

దేశంలో నలుమూలల నుంచి సెమీఫైనల్స్ కు ఎంపికైన వారంతా తుది పోటీ కోసం ఐఎన్ఏ కు చేరుకుంటున్నారు. దీంతో ఐఎన్ఏలో ఉత్సాహం వెల్లివిరుస్తోంది. మొత్తం 16 పాఠశాలు సెమీ ఫైనల్స్ కు ఎంపికయ్యాయి. ఎంపికైన విద్యార్థులు వారి వెంట వచ్చిన ఉపాధ్యాయులు ఇక్కడికి చేరుకోవడంతో నిర్వాహకులు వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ విద్యార్థులు అకాడమిలో మకాం చేసే కాలంలో భారత నౌకాదళ అత్యాధునిక శిక్షణ కేంద్రాలనూ, మౌలిక సదుపాయాలనూ సందర్శించే అద్వితీయ అవకాశాన్ని దక్కించుకోనున్నారు. ఇంతటి ప్రతిష్ట కలిగిన చోట, తెలివితేటలకు పదును పెట్టే పోటీలో పాలుపంచుకోవడం తమకు లభించిన అదృష్టమనీ, తుది పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నామనీ విద్యార్థులు ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తున్నారు. జ్ఞానాన్ని పరస్పరం పంచుకునేందుకూ, ఉమ్మడి ప్రతిభను చాటిచెప్పడానికి మంచి అవకాశం చిక్కిందనుకుంటూ ఈ యువతీ యువకులు ఎంతో శ్రద్ధాసక్తులతో పోటీకి సిద్ధమవుతున్నారు.

ఈ నెల 7న సెమీ ఫైనల్స్ లో 16 జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. సదరన్ నేవల్ కమాండ్‌లో ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్, వైస్ ఎడ్మిరల్ వి. శ్రీనివాస్ సెమీఫైనల్స్ కు ముఖ్య అతిథిగా రానున్నారు. ఈ 16 జట్లలో 8 జట్లు ఈ నెల 8న జరగనున్న ఫైనల్స్ కు వస్తాయి. నౌకా దళ ప్రధానాధికారి ఎడ్మిరల్ దినేశ్ కె. త్రిపాఠి సమక్షంలో ఫైనల్స్ జరగనుండడం విద్యార్థుల విద్యా కాలపు మరపురాని సన్నివేశంగా మిగలనున్నది.

'థింక్ 2024' ఒక పోటీ కన్నా మించింది. విభిన్న ప్రాంతాలకు చెందిన తోటి విద్యార్థులతో మమేకం కావడానికి, భారతీయ నౌకాదళం సంపన్న వారసత్వాన్ని లోతుగా అవగాహన చేసుకోవడానికి ఒక అవకాశాన్ని ఇది అందిస్తోంది. ఈ పోటీలో పాల్గొనే పాఠశాల జట్లు అన్నీ 'థింక్ 2024' ఆఖరి మజిలీకి చేరుకోనున్న క్రమంలో వారికి భారతీయ నౌకాదళం శుభాకాంక్షలు తెలియజేస్తోంది.

న్యూఢిల్లీలో ప్రాజెక్ట్ డిజిటల్ కోస్ట్ గార్డ్‌కు సంబంధించిన టైర్-3 డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేసిన ఐసీజీ

న్యూఢిల్లీ, నవంబర్ 7:డిజిటల్ కోస్ట్ గార్డ్ (డీసీజీ) ప్రాజెక్టుకు చెందిన టైర్-3 డేటా కేంద్రానికి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (విధాసం, ప్రణాళికలు), భారత తీర రక్షక దళం (ఐసీజీ) ఇన్స్పెక్టర్ జనరల్ (ఐజీ) ఆనంద్ ప్రకాశ్ బడోలా న్యూఢిల్లీలోని మహిపాల్‌పూర్‌లో ఈ నెల 5న శంకుస్థాపన చేశారు. ప్రాజెక్టు డీసీజీకి సంబంధించిన అన్ని అప్లికేషన్లు, ఐటీ వ్యవస్థలను పర్యవేక్షించే, నిర్వహించే ప్రధాన కేంద్రంగా అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఈ టైర్-3 డేటా సెంటర్ పనిచేస్తుంది. తద్వారా ఐసీజీ కార్యకలాపాల నిర్వహణకు అవసరమైన తోడ్పాటును అందిస్తుంది.

టెలి కమ్యూనికేషన్స్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ ఈ ప్రాజెక్ట్ డీసీజీని చేపడుతోంది. దీనితో పాటుగా న్యూఢిల్లీలోని స్టేట్-ఆఫ్-ది-ఆర్ట్ డేటాసెంటర్‌ను, కర్ణాటకలోని న్యూమంగళూరులో డిజాస్టర్ రికవరీ డేటా సెంటర్‌ను నిర్మిస్తుంది. ఓడలతో పాటు దేశవ్యాప్తంగా విస్తరించిన ఐసీజీ ప్రాంతాలను అనుసంధానిస్తుంది. అలాగే 'ఎంటర్ ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్ అప్లికేషన్' అమలు చేస్తుంది.

రేవంత్ రెడ్డి 'ఒకే ఒక్కడు' పుస్తకాన్ని ఆవిష్కరించిన పిసిసి చీఫ్

హైదరాబాద్, నవంబర్ 7: సీఎం రేవంత్ రెడ్డి పై రాసిన ఒకే ఒక్కడు పుస్తకాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విలక్షణమైన నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. చిన్న వయసులో రాజకీయాల్లో డైనమిక్ లీడర్ గా ఎదిగిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి నిర్బంధాలతో పాలన చేస్తున్న కేసీఆర్ పైన పోరాటం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేపు రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఒకే ఒక్కడు పుస్తక ఆవిష్కరణ చేసుకున్నామని తెలిపారు. ఒకే ఒక్కడు పుస్తకాన్ని రచించిన వేణుగోపాల్ రెడ్డి, విజయార్కేకు అభినందనలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటి నుంచి ముందుగా రేవంత్ రెడ్డికీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని .. ఎక్కువ కాలం రాజకీయాల్లో ఉండాలని మనస్సుపూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.

మహారాష్ట్ర ఎన్నికల్లో పద్మశాలి అభ్యర్థుల్ని గెలిపించడమే లక్ష్యం..

-బొల్ల, శివశంకర్, కందగట్ల. స్వామి..

హైదరాబాద్ నారాయణగూడ నవంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మహారాష్ట్ర సోలాపూర్ మరాఠా ఎన్నికల్లో ముగ్గురు పద్మశాలి అభ్యర్థులను

గెలిపించుకోవడమే లక్ష్యంగా, తెలంగాణ నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లి వారి గెలుపుకు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించుకుందామని అఖిలభారత రాజకీయ విభాగం జాతీయ అధ్యక్షులు బోల్ల శివశంకర్, జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి పిలుపునిచ్చారు. అఖిలభారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం,తెలంగాణ ప్రాంత రాష్ట్ర రాజకీయ విభాగం ప్రధాన కార్యదర్శి బొమ్మ ప్రవల్లిక ఆధ్వర్యంలో నారాయణగూడ పద్మశాలి భవన్ రాజమోహాళ్ళ లో మహారాష్ట్ర సోలాపూర్ ఎన్నికల ప్రచార కార్యాచరణ సన్నాహక సమావేశం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిలభారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం జాతీయ అధ్యక్షులు బొల్ల శివశంకర్, అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం,మహిళా అధ్యక్షురాలు వనం దుష్యంతల, ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు పుట్ట పాండురంగం తో పాటు సంఘ నేతలు పాల్గొన్నారు ఈ సందర్భంగా బొల్ల శివ శంకర్ కందగట్ల స్వామి లు మాట్లాడుతూ మహారాష్ట్ర సోలాపూర్ ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీల నుండి మన పద్మశాలి చేనేత బిడ్డలకు పార్టీల టికెట్లు కేటాయించరని పేర్కొన్నారు మహారాష్ట్ర సోలాపూర్ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా దేవేందర్ కోటే జాల్న నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కైలాష్ గోరంట్యాల్, సోలాపూర్ నార్త్ నియోజకవర్గనీ నుండి, ఎన్సిపి కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా మహేష్ కోటే లకు టికెట్లు కేటాయించడం జరిగిందన్నారు

ఈ ముగ్గురి అభ్యర్థుల విజయం కోసం తెలంగాణ రాష్ట్రం నుండి పెద్ద ఎత్తున తరలివెళ్లి వారి గెలుపు కోసం విస్తృత ప్రచారం చేయనున్నామని వారు తెలిపారు.ఈ సందర్భంగా పద్మశాలి సంఘంలో విస్తృత సేవలందిస్తున్న మహిళా మణులకు, సోదరులకు బోల్ల శివ శంకర్ కందగట్ల స్వామి, మనం దుశ్శాంతల, మాచర్ల రామచందర్, బొమ్మ ప్రవల్లిక ల చేతుల మీదుగా, అఖిలభారత రాజకీయ విభాగ ఉపాధ్యక్షులుగా బిళ్ళ దీపిక, చిలుకూరి మాధవి, కొక్కుల విజయలక్ష్మి, కార్యదర్శిగా భోగ నీరజ, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం ఉపాధ్యక్షులుగా కర్నాటి మాధవి, గుజ్జ శ్రీకాంత్, కార్యదర్శిగా శారద వైద్యం, చింత కింది అనురాధ, , గురుకొండ రమాదేవి, సంయుక్త కార్యదర్శిగా, కోట రాజేష్ , జాయింట్ సెక్రెటరీగా బండారి రోజాలకు నియామక పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో.. రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు కందగట్ల బిక్షపతి, కోశాధికారి కొక్కుల దేవేందర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ జేల్లా మార్కండేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, గుర్రం శ్రవణ్, రాష్ట్ర కార్యదర్శి జిల్లా నరేందర్ రాష్ట్ర యువజన అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, గ్రేటర్ హైదరాబాద్ యువజన అధ్యక్షులు, చిన్ని రాకేష్, అఖిలభారత మహిళ ఉపాధ్యక్షురాలు బండారు లక్ష్మి , కుసుమ మీన విద్య నవ్య, కోడే శ్రీనివాసరాజ, దయ, విజయ్, ఎంపీ దాస్, తోపాటు యువజన నాయకులు మహిళా మణులు పద్మశాలి కుల బాంధవులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

75 శాతం కేంద్ర ప్రభుత్వ క్రెడిట్ గ్యారంటీతో రూ. 7.5 లక్షల వరకు రుణసదుపాయం, విద్యారుణ పరిమితిని పెంచేందుకు బ్యాంకులకు తోడ్పాటు

న్యూఢిల్లీ, నవంబర్ 7:ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పీఎం విద్యాలక్ష్మి పథకానికి ఆమోదముద్ర వేశారు. ప్రతిభావంతులైన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత విద్యకు దూరం కాకుండా ఈ నూతన కేంద్ర ప్రభుత్వం పథకం సహకారం అందిస్తుంది.

జాతీయ విద్యా విధానం-2020 నుంచి ఆవిర్భవించిన మరో ముఖ్యమైన కార్యక్రమమే ఈ పీఎం విద్యాలక్ష్మి పథకం. ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థల్లో చదివే ప్రతిభావంతులైన విద్యార్థులకు అవసరమైన ఆర్థికసాయాన్ని ఈ పథకం అందిస్తుంది. అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటించే ఉన్నత విద్యా సంస్థ (క్యూహెచ్ఐఈలు)ల్లో ప్రవేశం సాధించిన విద్యార్థులు ట్యూషన్ ఫీజు, కోర్సులకు సంబంధించిన ఇతర ఖర్చులకు అయ్యే పూర్తి మొత్తాన్ని బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి హామీ రహిత రుణం పొందేందుకు అర్హులు. సరళమైన, పారదర్శకమైన పూర్తి స్థాయి డిజిటల్ వ్యవస్థ ద్వారా ఈ పథకాన్ని నిర్వహిస్తారు.

ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో- మొత్తంగా, విభాగాల వారీగా, డొమైన్ల వారీగా 100 లోపు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు పొందిన విద్యాసంస్థలూ, 101-200 వరకు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు సాధించిన రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడిచే విద్యాసంస్థలూ, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని అన్ని ఉన్నత విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులూ- ఈ పథకానికి అర్హులు. ప్రతి ఏటా విడుదలయ్యే తాజా ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల ఆధారంగా ఈ జాబితా మారుతూ ఉంటుంది. ఈ ఏడాది అర్హత గల 860 క్యూహెచ్ఈఐల్లో ఈ పథకం ప్రారంభమవుతుంది. 22 లక్షల కంటే ఎక్కువ మంది రుణం అవసరమైన విద్యార్థులు పీఎం-విద్యాలక్ష్మి ప్రయోజనాలను పొందగలుగుతారు.

ప్రతి విద్యార్థికి రూ. 7.5 లక్షల వరకు రుణం లభిస్తుంది. ఈ మొత్తంలో 75 శాతం క్రెడిట్ గ్యారెంటీ లభిస్తుంది. ఇది ఈ పథకం ద్వారా విద్యార్థులకు రుణాలు అందించేలా బ్యాంకులకు తోడ్పాటు అందిస్తుంది.

దీనికి అదనంగా, కుటుంబ వార్షికాదాయం రూ. 8 లక్షల లోపు ఉండి, ఇతర ప్రభుత్వ ఉపకార వేతనాలు, వడ్డీ రాయితీ పథకాలు పొందేందుకు అర్హత లేని వారికి, మారటోరియం కాల వ్యవధిలో 10 లక్షల వరకు ఉన్న రుణానికి 3 శాతం వడ్డీ రాయితీ లభిస్తుంది. ప్రతి ఏటా లక్ష మందికి ఈ వడ్డీ రాయితీ అందిస్తారు. ఈ విషయంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో టెక్నికల్, ప్రొఫెషనల్ కోర్సుల్లో చేరిన వారికి ప్రాధాన్యవిస్తారు. 2024-25 నుంచి 2030-31 వరకు రూ.3,600 కోట్లు కేటాయింపుల ద్వారా 7 లక్షల మంది కొత్త విద్యార్థులకు ఈ వడ్డీ రాయితీ ద్వారా లబ్ధి చేకూరుతుందని అంచనా.

సరళమైన విధానంలో అన్ని బ్యాంకులు ఉపయోగించేలా ఉన్నత విద్యా శాఖ రూపొందించిన 'పీఎం-విద్యాలక్ష్మి' ఏకీకృత పోర్టల్ ద్వారా విద్యారుణాలు, వడ్డీ రాయితీలకు దరఖాస్తు చేసుకోవాలి. వడ్డీ రాయితీ చెల్లింపులు- ఈ-ఓచర్, సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) వాలెట్ల ద్వారా చేస్తారు.

దేశంలోని యువతకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించడంతో పాటు విద్య, ఆర్థిక రంగాల్లో గత దశాబ్దంలో భారత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల పరిధిని ఈ పీఎం విద్యాలక్ష్మి పథకం మరింత విస్తరిస్తుంది. ఇది ఉన్నత విద్యా విభాగం అమలు చేస్తున్న పీఎం-యూఎస్పీలో అంతర్భాగమైన కేంద్ర ప్రభుత్వ వడ్డీ రాయితీ (సీఎస్ఐఎస్), విద్యా రుణాలకు క్రెడిట్ గ్యారంటీ ఫండ్ స్కీమ్ (సీజీఎఫ్ఎస్ఈఎల్) పథకాలకు అనుబంధ పథకంగా పనిచేస్తుంది. కుటుంబ వార్షికాదాయం 4.5 లక్షల వరకు ఉండి గుర్తింపు పొందిన విద్యాసంస్థల నుంచి టెక్నికల్ లేదా ప్రొఫెషనల్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు పీఎం-యూఎస్పీ, సీఎస్ఐఎస్ ద్వారా రూ.10 లక్షల వరకు ఉన్న విద్యారుణాలకు మారటోరియం కాల వ్యవధిలో పూర్తి వడ్డీ రాయితీ లభిస్తుంది. తద్వారా పీఎం విద్యాలక్ష్మి, పీఎం - యూఎస్పీ సంయుక్తంగా అర్హులైన విద్యార్థులందరికీ నాణ్యతా ప్రమాణాలు పాటించే, గుర్తింపు పొందిన విద్యాసంస్థల్లో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాన్ని అందిస్తాయి.

పాత విధానంలోనే.. రీయింబర్స్‌మెంట్.. నారా లోకేష్

-స్టూడెంట్స్‌కి గుడ్‌న్యూస్ చెప్పిన మంత్రి లోకేష్
-ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులపై స్పష్టత
-3,500 కోట్ల బకాయిలను దశలవారీగా చెల్లిస్తాం
-విద్యార్థులకు పూర్తి సహకారం, మద్దతు ఉంటుంది
-వైసీపీ సర్కారు హయాంలో సిస్టమ్‌ని దెబ్బతీశారు
-మళ్లీ పునరుద్ధరిస్తామన్న హెఆర్ మినిస్టర్ లోకేష్

అమరావతి, నవంబర్ 7:విజయవాడ: ఏపీ వ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెద్ద ఎత్తున పేరుకుపోవడంతో ఇటు విద్యార్థులతో పాటు కళాశాల యాజమాన్యాలు ఇబ్బంది పడుతున్నాయి. అనేక మంది విద్యార్థులు ఇటీవల సోషల్ మీడియా వేదికగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల సమస్యను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎక్స్ (ట్విట్టర్) వేదికగా గురువారం ఆయన స్పందించారు. ఈమేరకు హ్యూమన్ రీసోర్స్ మినిస్టర్ లోకేష్ కీలక ప్రకటన చేశారు.

3500 కోట్ల బకాయిలను చెల్లిస్తాం..

ఫీజు రీయింబర్స్‌మెంట్ నగదును కళాశాల ఖాతాలకు నేరుగా బదిలీ చేసే పాత పద్ధతిని పునరుద్ధరిస్తామని మంత్రి లోకేష్ తెలిపారు. గత ప్రభుత్వం పెట్టిన ?3,500 కోట్ల బకాయిలను దశలవారీగా చెల్లిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్‌లు, ఇతర డాక్యుమెంట్ సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. విద్యార్థులకు తన పూర్తి సహకారం, మద్దతు ఉంటాయని తెలిపారు.

సిస్టమ్‌ని మళ్లీ పునరుద్ధరిస్తాం..

గతంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం నేరుగా కళాశాల ఖాతాలకు జమ చేస్తుండేది. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విధానానికి స్వస్తిపలికి కళాశాల ఫీజుల నగదును విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేసే విధానం ప్రవేశపెట్టింది. దీంతో తల్లుల ఖాతాలో జమ అయిన నిధులను విద్యార్థులే కళాశాలలకు చెల్లించే వారు. అయితే ఈ విధానంతో ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తల్లుల ఖాతాలో జమ చేసినా కొందరు సకాలంలో కళాశాలలకు చెల్లించకపోవడం వంటి సమస్యలు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి పాత విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వం భావిస్తోంది. అదే విషయాన్ని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.

ఉత్తరాఖండ్ xలో నీటి సరఫరా, పారిశుద్ధ్యం, పట్టణ ప్రాంతాలలో ప్రజారవాణా, ఇంకా ఇతర పట్టణ ప్రధాన సేవల కోసం ఏడీబీతో 200 మిలియన్ డాలర్ల రుణ ఒప్పందం

న్యూఢిల్లీ, నవంబర్ 7:కేంద్ర ప్రభుత్వం, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) 200 మిలియన్ డాలర్ల రుణ ఒప్పందాన్ని ఈ రోజు కుదుర్చుకొన్నాయి. ఈ రుణం ద్వారా సమకూరిన నిధుల్ని ఉత్తరాఖండ్ లో నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, పట్టణ ప్రాంతాలలో రవాణా సదుపాయాలు తదితర సేవల మెరుగుదలకు ఉపయోగిస్తారు.

రుణ ఒప్పంద పత్రాలపై కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖలోని ఆర్థిక వ్యవహారాల విభాగ సంయుక్త కార్యదర్శి జూహీ ముఖర్జీ, ఏడీబీ తరఫున ఇండియా రెసిడెంట్ మిషన్ కంట్రీ డైరెక్టర్ మియో ఒకా సంతకాలు చేశారు.

కేంద్ర ప్రభుత్వ పట్టణ ప్రాంతాల అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక, పట్టణ ప్రాంతాలలో సేవలను మెరుగుపరచాలన్న ఉత్తరాఖండ్ ప్రభుత్వ కార్యక్రమాల స్ఫూర్తికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు ఉందని జూహీ ముఖర్జీ తెలిపారు. నగరాల్లో నివాస యోగ్యతను పెంచడం, పర్యావరణానికి తక్కువ నష్టం కలిగేటట్టు చూస్తూ ఎక్కువ కాలం పాటు జీవన సౌలభ్యాన్ని సమకూర్చడం ఈ ప్రాజెక్టు లక్ష్యంగా ఉందని ఆయన వెల్లడించారు.

"ఉత్తరాఖండ్‌లో ప్రజల రక్షణకు, ఆరోగ్యానికి రక్షణ కల్పిస్తూనే, వరదలు, కొండ చరియలు విరిగి పడడం వంటి వాతావరణ పరమైన, పర్యావరణ పరమైన ప్రతికూలతలకు తట్టుకొని నిలిచే సదుపాయాలను పట్టణ ప్రాంతాలలో నెలకొల్పడానికి ఉద్దేశించింది ఈ ప్రాజెక్టు" అని మియో ఒకా చెప్పారు. ''ఇది ప్రాజెక్టు నిర్వహణలో రాష్ట్ర ఏజెన్సీల సామర్థ్యాన్ని పెంచుతుంది. వాతావరణ మార్పులకు, విపత్తులకు తట్టుకొనే ప్రణాళికలకు, స్వీయ వనరుల ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవడానికి, స్త్రీపురుషుల మధ్య అసమానత్వాన్ని తగ్గించేందుకు ప్రాధాన్యాన్ని ఇస్తుంది" అని కూడా ఆమె అన్నారు.

రాష్ట్రంలో ఆర్థిక కూడలిగా ఉన్న హల్ ద్వానీలో రవాణా, పట్టణ ప్రాంతాలలో సార్వజనిక రవాణా, మురుగునీటి పారుదల, వరద జలాల నిర్వహణలతో సహా ప్రజలకు మొత్తం మీద చక్కని సేవలను ఈ ప్రాజెక్టు అందించనుంది. దీనికి తోడు, ఈ ప్రాజెక్టు ప్రతికూల వాతావరణ పరిస్థితులలో సైతం అడ్డంకుల్లేకుండా పని చేయగలిగే నీటి సరఫరా వ్యవస్థను అభివృద్ధి పరిచి చంపావత్, కిచ్చా, కోట్‌ద్వార్, వికాస్ నగర్.. ఈ నాలుగు నగరాలలోను నీటి సరఫరా వ్యవస్థను ఇప్పటి కన్నా ఎంతో మెరుగు పరచనున్నది.

హల్ ద్వానీలో 16 కిలోమీటర్ల మేర వాతావరణ ప్రతికూలతల ప్రభావానికి లోనుకాని రహదారులను నిర్మించడం, వాహనాల రాకపోకలకు పటిష్ట నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేయడం, కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్‌జీ) బస్సులను, ప్రయోగాత్మక ప్రాతిపదికన విద్యుత్తు బస్సులను ప్రవేశపెట్టడం వంటివి ఈ ప్రాజెక్టులో భాగంగా ఉన్నాయి. నగరం ప్రకృతి విపత్తుల బారిన పడకుండా చూడటానికి వరద జలాల పారుదలకు అనువుగా 36 కి.మీ. పొడవైన కాల్వలను, రహదారుల పక్కన కాల్వలను నిర్మించడంతో పాటు ముందస్తు హెచ్చరిక వ్యవస్థను సమకూర్చనున్నారు. ప్రజలకు అందించే సేవలలో మెరుగుదల కోసం గ్రీన్ సర్టిఫికెట్ స్థాయి ప్రమాణాలతో పరిపాలన భవన సముదాయాన్ని, బస్సు టర్మినల్‌ను నిర్మిస్తారు.

మిగతా నాలుగు నగరాలలో- అన్ని కాలాల్లో పకడ్బందీగా పనిచేసే గొట్టపు మార్గాలను స్మార్ట్ వాటర్ మీటర్లతో సహా 1,024 కి.మీ. మేర ఏర్పాటు చేయడం, 26 బోర్లతోపాటు కొత్త జలాశయాల ఏర్పాటు, రోజుకు 35 లక్షల లీటర్ల నీటి శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేసి, అందరికీ నీటి సరఫరాను అందించాలన్నది ఈ ప్రాజెక్టు ముఖ్యోద్దేశం. వికాస్‌నగర్ లో మురుగునీటి శుద్ధి సదుపాయాలను ఏర్పాటు చేయనున్నారు. దీంతో దాదాపు 2,000 కుటుంబాలకు పారిశుధ్య సేవల ప్రయోజనం లభిస్తుంది.

బస్సులను నడపడం, బస్సుల్లో ప్రయాణికులకు టికెట్లను ఇవ్వడం, ఎలక్ట్రానిక్ చార్జింగ్ స్టేషన్లను నిర్వహించడం వంటి జీవనోపాధి పనుల్లో మహిళలకు శిక్షణను ఇవ్వడానికి కొన్ని కార్యక్రమాలను ఈ ప్రాజెక్టులో భాగంగా అమలు చేస్తారు. నీటి సరఫరా పథకాల పర్యవేక్షణలో మహిళల పాత్రను దృష్టిలో పెట్టుకొని ప్రాజెక్టు జల సరఫరా, స్వచ్ఛతా సేవల నిర్వహణలో ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన మహిళలు ఎక్కువ మంది పాలుపంచుకొనేటట్లు ఈ ప్రాజెక్టు తగిన శ్రద్ధ తీసుకుంటారు.

ఈ ప్రాజెక్టుకు 191 మిలియన్ డాలర్ల ఆర్థిక సహాయాన్ని యూరోపియన్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు అందిస్తోంది.

నదిలో యువతి మృతదేహం లభ్యం..

నిజామాబాద్, నవంబర్ 7:బాసర గోదావరి నదిలో గల్లంతైన పూర్ణిమ మృతదేహం గురువారం లభ్యమైంది. నిజామాబాద్ కు చెందిన వేణు కుటుంబీకులు వడ్డీ వ్యాపారుల వేధింపులతో బుధవారం బాసర గోదావరి నదిలో దూకారు. ఇందులో వేణు మృతిచెందగా మృతదేహం లభ్యమైంది. కాగా అతడి కూతురు పూర్ణిమ నదిలో గల్లంతు కాగా, పోలీసులు గజ ఈతగాళ్ళతో గాలింపు చర్యలు చేపట్టాగా ఈరోజు యువతి మృతదేహం లభ్యమైంది. మృతదేహాలను స్థానిక ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. వేణు భార్య ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈ ఘటనపై బాసర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నిజామాబాద్ నగరంలోని నాల్జల్ రోడ్డు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఉప్ప లంచ వేణు అనురాధ దంపతుల గారాల పట్టి పూర్ణిమ. రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబం వారిది. ఎంతో కష్టపడి కన్న కూతురిని చదివించారు. మంచి అబ్బాయిని చూసి కూతురికి వివాహం చేసి కూతురి జీవితంపై ఎన్నో కలలు కన్నా ఆ తల్లిదండ్రుల ఆశలు ఆవిరయ్యాయి. వడ్డీ వ్యాపారి ఘాతుకానికి తండ్రీ కూతుళ్ళు బలయ్యారు.

రైతును రాజు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం... ఎంఎల్ఏ యశస్విని రెడ్డి.

మహబూబాబాద్, నవంబర్ 7: (నేటినిజం ప్రతినిధి): :పెద్దవంగర మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి హనుమానీడ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు,ధాన్యం కొనుగోలుల్లో అవకతవకలు జరుగుతే కఠిన చర్యలు తీసుకుంటామని,ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలనీ తెలిపారు,రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని,దళారులను నమ్మి మోసపోవద్దని హితువు పలికారు.వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా,అధికారులు త్వరగా ధాన్యము కొనుగోలును పూర్తి చేయాలని సూచించారు, రైతులకు ధాన్యనీ కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, జాటోత్ నెహ్రూ నాయక్, మురళి, గోపాల్, వేణు మండల నాయకులు, అధికారులు, తదితరులు

కలవర పెట్టిస్తున్న ఫుడ్ పాయిజన్ ఘటనలు ..

ఆదిలాబాద్, నవంబర్ 7: ఇటీవల జరుగుతున్నవరుస సంఘటనలతో ఆశ్రమ పాఠశాలలు అంటే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు బెంబేలెత్తుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 132 ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 40,427 ఉంది చిన్నారులు ఉన్నారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఎక్కడో ఓ చోట కలుషిత ఆహారం సంఘటనలు జరుగుతునే ఉన్నాయి. వసతి గృహాల్లో మెనూ పాటించకపోవడం, నాణ్యత కొరవడడం ఒక సమస్య అయితే. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడం, అలాగే శుభ్రం చేయకపోవం ఇలా ఎన్నో సమస్యలు వెంటాడుతునే ఉన్నాయి.

చిన్నారుల ఆరోగ్యంపై కలవరం

విద్యార్థుల ఆలనా పాలన చూడాల్సిన అధికారులు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరించడం కూడా ప్రధాన కారణం. ఈ కారణంగా హాస్టళ్లలో తినాలంటే విద్యార్థులు భయపడుతున్నారు. కొమ్రరాంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో భోజనం వికటించి వాంతులు విరేచనాలతో 64 మంది బాలికలు ఆస్పత్రిపాలయ్యారు. ఇందులో 15 మంది విద్యార్థినులు వాంకిడిలో, నలుగురు ఆసిఫాబాద్ లో, ముగ్గురు హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతున్నారు. విద్యార్థిన ులను నిమ్స్‌లో చేర్పించారంటే పరిస్థితి ఊహించుకోవచ్చు. వీరిలో శైలజ అనే చిన్నారి ఆరోగ్య పరిస్థితి మరింత విషమించినట్టు తెలుస్తోంది. ఆ బాలికకు వెంటిలేటర్ పైనే వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అయినా ఇంతవరకు ఈ ఘటనకు బాధ్యులను గుర్తించి చర్యలు చేపట్టకపోవడంపై పలువురు విమర్శిస్తున్నారు.

వాంకిడి ఘటనపై స్పందించని ప్రభుత్వం

వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరిగిన సంఘటపై ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. బుధవారం జరిగిన మంచిర్యాల ఘటనపై స్పందించిన ప్రభుత్వం.. వాంకిడి ఘటనపై ఎందుకు స్పందించలేదని పలువురు ప్రశ్నించారు.

మంచిర్యాల ఘటనపై ఇద్దరి సస్పెన్షన్

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సాయి కుంట గిరిజన బాలికల వసతి గృహంలో కలుషిత ఆహారం సంఘటనకు సంబంధించి డీటీడీఓ మడావి గంగారాం, హాస్టల్ వార్డెన్ మాధవ్‌ను కలెక్టర్ దీపక్ సస్పెండ్ చేశారు. ఈ సంఘటనపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కలుషిత ఆహారం తిని 12 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. పిల్లల ఆరోగ్యం పై జాగ్రత్తలు తీసుకోకపోవడం పట్ల కలెక్టర్ దీపక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ వెంటనే మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు.

మరో ముగ్గురికి హైదరాబాద్ తరలింపు

వాంకిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురైన చిన్నారులను జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి మంచిర్యాల ఆసుపత్రిలో పరామర్శించారు. వీరిలో ముగ్గురు బాలికల ఆరోగ్య పరిస్థితి ఇంకా నయం కాకపోవడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు గురువారం తరలించారు. మిగిలిన విద్యార్థులంతా క్షేమంగానే ఉన్నారని, క్రమంగా కోలుకుంటున్నారని కలెక్టర్ తెలిపారు.

పది రోజుల్లో ఇద్దరు చిన్నారుల మృతి

నిర్మల్, వాంకిడి, మంచిర్యాల వసతి గృహాల్లో వరుసగా నాలుగు రోజుల్లోనే ఫుడ్ పాయిజనింగ్ జరిగి 92 మంది విద్యార్థులు ఆస్పత్రి పాలయ్యారు. పది రోజుల కిందట ఇంద్రవెల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఆదివాసీ బాలిక తీవ్ర జ్వరంతో మృతి చెందింది. ఈ ఘటనపై తల్లిదండ్రులు రోడ్డెక్కి నిరసన తెలిపారు. రెండు రోజుల క్రితం నిర్మల్ లోని మహాత్మ జ్యోతిబా పూలే ఆశ్రమ పాఠశాలలో షేక్ అయాన్ (12) అనే విద్యార్థి మృతి చెందాడు.

మరణశిక్షపై ఏఐ లాయర్‌కు ప్రశ్న వేసిన సీజేఐ చంద్రచూడ్..

-అవును, మరణశిక్ష భారత్‌లో రాజ్యాంగబద్ధమే.. ఏఐ లాయర్

న్యూఢిల్లీ నవంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ఇవాళ ఢిల్లీలో నేషనల్ జుడిషియల్ మ్యూజియంను ప్రారంభించారు. ఆ సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు చెందిన లాయర్‌కు ఓ ప్రశ్న వేశారు. ఏఐ లాయర్‌ను ఆయన తన ప్రశ్నతో పరీక్షించారు. భారత్‌లో మరణశిక్ష రాజ్యాంబద్ధమేనా అని ప్రశ్నించారు. ఆ ప్రశ్నకు కృత్రిమ మేధకు చెందిన లాయర్ సమాధానం ఇచ్చారు. అడ్వకేట్ టై కట్టుకుని, కంటి అద్దాలు ధరించిన ఆ ఏఐ లాయర్ మాట్లాడుతూ.. అవును, మరణశిక్ష భారత్‌లో రాజ్యాంగబద్ధమే అని పేర్కొన్నారు. చాలా అరుదైన కేసుల్లో మాత్రమే ఆ శిక్షను ఖరారు చేస్తారని, చాలా హేయమైన నేరాలకు సుప్రీం కోర్టు ఆ శిక్ష వేస్తుందన్నారు. ఏఐ లాయర్ ఇచ్చిన సమాధానంతో సీజే చంద్రచూడ్ ఆశ్చర్యపోయారు. స్మైల్ ఇస్తూ ఆయన అక్కడ నుంచి కదిలారు. సోమవారం నుంచి కొత్త సీజేగా బాధ్యతలు స్వీకరించనున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా కూడా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వడ్డీ వ్యాపారులను వెంటనే శిక్షించాలి..

-బాధితులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు..
-వడ్డీ వ్యాపారుల తీరుపై భగ్గుమన్న ఆర్యవైశ్య నాయకులు
-ఆత్మహత్య ఘటనపై ఆరోపణలు ఎదుర్కొంటున్న రోషన్ పై పార్టీ సస్పెన్షన్ వేటు

నిజామాబాద్, నవంబర్ 7:అధిక వడ్డీ వసూలు చేయడమే కాకుండా ఆపై దౌర్జన్యం చేసి భయభ్రాంతులకు గురిచేసి ఆడబిడ్డలతో దుర్భాషలాడి తండ్రీ కూతుర్ల మృతికి కారకులైన వడ్డీ వ్యాపారులను వెంటనే శిక్షించాలని ఆర్యవైశ్య నాయకులు డిమాండ్ చేశారు. ఆర్యవైశ్యుల జోలికి వస్తే ఊరుకోం ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. వడ్డీ వ్యాపారి వేధింపులు తాళలేక తీవ్ర మనస్తాపానికి గురై ఓ కుటుంబం బాసర గోదావరి నదిలో దూకగా తండ్రి, కూతుర్లు బలైన విషయం విధితమే. ఆ దంపతులు కూతురుతో సహా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. వెంటనే స్థానికులు గమనించి అనురాధను కాపాడగా తండ్రీ కూతుర్లు చనిపోయారు.

తమకు జరిగిన అన్యాయాన్ని అనురాధ పోలీసులకు తెలిపిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తీసుకున్నా అప్పుకు చెల్లించడానికి వారం సమయం ఇవ్వమని బతిమాలుకున్నా వడ్డీ వ్యాపారి భయభ్రాంతులకు గురిచేసి కూతురు, తల్లితో అసభ్యకరంగా మాట్లాడినట్టు అనురాధ పోలీసులతో వాపోయింది. గురువారం నిజాంబాద్ నగరంలోని నాల్కల్ రోడ్డు ప్రాంతంలో ఉప్పలంచ వేణు కుటుంబానికి మేము అండగా ఉంటాం అంటూ వారి నివాసం వద్ద ఆర్యవైశ్య నాయకులు మాట్లాడుతూ? ఉప్పలంచ వేణు కుటుంబం సామాన్య కుటుంబమని తెలిపారు.

చిరు వ్యాపారం చేస్తూ జీవనం గడుపుతున్న ఆ కుటుంబంపై వడ్డీ వ్యాపారి కాలనాగులా కాటేయడంపై మండిపడ్డారు. తీసుకున్న అప్పు చెల్లించడానికి వారం రోజుల సమయం గడువు ఇవ్వాలని కోరిన దయ తలచకుండా వడ్డీ వ్యాపారులు ఆ కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. తండ్రి కూతుళ్ళ మృతిపై పోలీస్ శాఖ వెంటనే పూర్తి విచారణ చేపట్టి బాధ్యులను శిక్షించే వరకు తమ పోరాటం ఆగదని ఆర్యవైశ్య సంఘ నాయకులు డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగరంలోని తండ్రి, కూతుర్ల ఆత్మహత్య ఘటనపై ఆరోపణలు ఎదుర్కొంటున్న కంటేశ్వర్ మండల అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న రోషన్ ను బిజెపి పార్టీ సస్పెన్షన్ చేసినట్లు గురువారం జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి ప్రకటనలో తెలిపారు.

జాతీయ పరిశోధనా సంస్థ ఎన్ఐఏ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యే 'ఉగ్రవాద వ్యతిరేక సదస్సు-2024' ను ప్రారంభించిన కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, నవంబర్ 7:జాతీయ పరిశోధనా సంస్థ (ఎన్ఐఏ) ఏర్పాటు చేసిన రెండు రోజుల 'ఉగ్రవాద వ్యతిరేక సదస్సు-2024' లో కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా ప్రారంభోపన్యాసం చేస్తారు. సదస్సు రేపు (నవంబర్ 7న) న్యూఢిల్లీలో ప్రారంభమవుతుంది.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలో ఉగ్రవాదాన్ని రూపుమాపాలన్న కృతనిశ్చయంతో ఉన్న ప్రభుత్వం, సమస్య పట్ల కఠిన వైఖరి అవలంబిస్తోంది.

గత కొద్ది సంవత్సరాలుగా జరుగుతున్న వార్షిక సమావేశాలు, ఉగ్రవాద వ్యతిరేక చర్యల్లో నిమగ్నమైన వివిధ సంస్థల మేధోమథనానికి వేదికగా మారాయి. సాంకేతిక, న్యాయ, ఫోరెన్సిక్ నిపుణులూ, సంస్థలూ పాల్గొనే ఈ సమావేశాల్లో, జాతీయ భద్రతాంశాలు, ఉగ్రవాదం వల్ల ఎదురయ్యే సవాళ్ళను గురించి చర్చిస్తారు.

ఏకోన్ముఖ ప్రభుత్వం సూత్రాన్ని అనుసరిస్తూ, ఉగ్రవాద వ్యతిరేక చర్యల్లో పాల్గొనే వివిధ భాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయ సాధన, తద్వారా సంయుక్త చర్యల దిశగా కృషి, సమావేశాల్లో కీలకాంశాలుగా ఉన్నాయి. భవిష్యత్తుకు అవసరమైన విధానాల రూపకల్పన కూడా చర్చల్లో భాగమవనుంది.

ఉగ్రవాద వ్యతిరేక పరిశోధనల్లో నేరారోపణ పద్ధతులు, ఆవిర్భవిస్తున్న న్యాయ సంబంధిత అంశాలు సహా అనేక ముఖ్యమైన అంశాలపై రెండు రోజుల సమావేశాలు దృష్టి సారిస్తాయి. సమస్యను ఎదుర్కోవడంలో మెరుగైన పద్ధతుల వినిమయం, నూతన సాంకేతికత విసిరే సవాళ్ళు, అందించే అవకాశాల గురించిన చర్చలు, అంతర్జాతీయ సహకారం, ఉగ్రవాద కార్యకలాపాలు అధికంగా గల ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి, తగిన వ్యూహాల ద్వారా ఉగ్రచర్యల ఆట కట్టించడం వంటి అంశాలు కూడా చర్చకు రానున్నాయి. ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో నిమగ్నమైన వివిధ రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల సీనియర్ పోలీస్ అధికారులు, కేంద్రీయ సంస్థలు, విభాగాల అధికారులు, న్యాయ, ఫోరెన్సిక్, సాంకేతిక నిపుణులు సమావేశాలకు హాజరవుతారు.

కులగణన సర్వేలో అధికారులకు సహకరించాలి.. ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి నవంబర్ 7: కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించి పూర్తిస్థాయిలో కుటుంబ వివరాలను నమోదు చేయించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం తెలిపారు. గ్రామాల్లో అధికారులు చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విధిగా పాల్గొని ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో నమోదయ్యేలా చూడాలని ఎమ్మెల్యే సూచించారు.

వలసలు వెళ్లిన వారి కుటుంబ వివరాలను, డోర్ లాక్ చేయబడి ఉన్న కుటుంబ వివరాలను సైతం నమోదు చేయించాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన జరిగే ఈ సర్వేలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేకంగా పాల్గొని తెలంగాణ రాష్ట్రంలోనే వనపర్తి నియోజకవర్గాన్ని రోల్ మోడల్ అయ్యేవిధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

కులగణన సర్వేను జయప్రదం చేయండి

- అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, మేకల మల్లి బాబు యాదవ్,చిలకల వెంకట నరసయ్య,చిత్తారు సింహాద్రి యాదవ్

ఖమ్మం, నవంబర్ 7: (నేటినిజం ప్రతినిధి): ఈనెల ఆరవ తారీకు నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని, ముఖ్యంగా బీసీలుయొక్క స్థితిగతులు జనాభా వివరాలు పూర్తిగా తెలియడం ద్వారా రాజ్యాంగం నుండి సంక్రమించే హక్కులు అధిక జనాభా గలిగిన బీసీలకు వచ్చే అవకాశం ఉందని, కావున అధికారులకు సహకరించవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2014 ఆగస్టులో చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వే ద్వారా బీసీల శాతం 61% ఉన్నదని తేలింది. కానీ దాన్ని గత ప్రభుత్వం ఆ సర్వేని బయటపెట్టకుండా బీసీలకు రావాల్సిన హక్కులను రాకుండా అణగదొక్కడం జరిగిందని, బీసీల జనాభా ఎక్కువ ఉన్నదని తెలిస్తే హక్కుల కోసం పోరాటం చేస్తారని, వెనుకబడిన వర్గాలకు అన్యాయం చేయడం జరిగిందీ అని, ఆ విధంగా కాకుండా ఈసారి చేపట్టే కార్యక్రమం నిష్పక్షపాతంగా, ఉండాలని, సర్వే వివరాలను వెంటనే అధికారికంగా ప్రభుత్వం ప్రకటించాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్వే ఆధారంగా బీసీలకు రాజ్యాంగ అధికారం కలిగించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేకంగా యాదవులు సర్వే ఫారం కులం(7)లో యాదవ్ అని వ్రాయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఎన్ఎస్టి (సంచార జాతులు) నర్రిఫి కెట్ను యాదవులకు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ నాయకులు పొదిల సతీష్, సత్తి వెంకన్న యాదవ్, వాగదాని కోటేశ్వరరావు, పొదిలి భూపతి, కంకు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

పత్తి మార్కెట్ యార్డ్ నందు క్రయ విక్రయాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి

ఖమ్మం, నవంబర్ 7: (నేటినిజం ప్రతినిధి): గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని పత్తి మార్కెట్ యార్డ్ నందు క్రయ విక్రయాలను అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి తనిఖీ చేశారు. పత్తి అమ్మకం నిమిత్తం రైతులు మార్కెట్ యార్డ్ కు తీసుకుని వచ్చిన పత్తి బస్తాల తేమ శాతం నిర్ధారించే మాయిశ్చర్ మీటర్లు ద్వారా తేమను పరిశీలించి, ధరల వ్యత్యాసాలను పరిశీలించి రైతులకు అధిక ధర పొందుటకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అదనపు కలెక్టర్ అవగాహన కల్పించారు. మార్కెట్ యార్డ్ లో ఉన్న సౌకర్యాలను తెలుసుకుని మార్కెట్ యార్డ్ కార్యకలాపాలు సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాల జాగ్రత్తలు చేపట్టాలని మార్కెట్ కార్యదర్శి, సిబ్బందిని ఆదేశించారు.

55వ అంతర్జాతీయ భారత చలనచిత్రోత్సవం: సినిమా విశ్వజనీనం

న్యూఢిల్లీ, నవంబర్ 7:గోవా అందాలతో సినిమా సొబగులు జతకడుతున్నాయి. కళతో కనువిందు చేయడానికి దేశదేశాల్లోని కథకులంతా ఒక్క చోటకు వస్తున్నారు. మరి కొన్ని రోజుల్లో 55వ అంతర్జాతీయ భారత చలనచిత్రోత్సవం (ఇఫీ) పనాజీలో ప్రారంభమవుతోంది. సాగరతీరంలో స్వర్గాన్ని తలపించే ఈ ప్రాంతం.. ఇఫీ ద్వారా ప్రపంచ దేశాల దృష్టిని ఆకట్టుకుంటున్నది. ఈ వేడుక ద్వారా మరోసారి అంతర్జాతీయ సాంస్కృతిక, చలనచిత్రోత్సవ కేంద్రంగా గోవా నిలవబోతున్నది. సినీ ప్రియులు, ఆ రంగంలో ప్రముఖులు, ఔత్సాహిక చిత్రనిర్మాతలు అనేకమంది దృష్టిని ఇఫీ తనవైపు మరల్చుకున్నదంటే.. తమ చిత్రాల ప్రదర్శన ఒక్కటే కారణం కాదు. సాంస్కృతిక హద్దులకు అతీతంగా అన్ని రంగాల వ్యక్తులూ హాజరై సినిమా కళను ఆస్వాదించే ఈ వేడుక వారికెంతో ప్రత్యేకమైనది.

1952లో ప్రారంభమైన ఇఫీ.. కథాకథనం, సంస్కృతి, సృజనాత్మక వైవిధ్యంగల చిత్రాలను ప్రోత్సహించే ప్రధాన అంతర్జాతీయ వేదికగా అవతరించింది. ఆసక్తికరమైన కార్యక్రమాలు, అనేక అంశాలపై సదస్సులు ఈసారి ఎడిషన్ లో జరగనున్నాయి. చలనచిత్ర రంగాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు అన్ని వర్గాలను అందులో భాగస్వాములను చేయడంపై ప్రధానంగా దృష్టిసారిస్తారు. సినీ నిర్మాణాల్లో అంతర్జాతీయ కేంద్రంగా ఎదిగే దిశలో భారత చలనచిత్ర పరిణామ అడుగులు వేస్తున్న నేపథ్యంలో.. ఇఫీ కేవలం ఉత్సవం మాత్రమే కాదు. అంతర్జాతీయ సినిమా రంగంలో భారత పురోగతిని ప్రపంచానికి తెలిపే అవకాశం. సామాజిక అనుసంధాన మాధ్యమంగా సినిమా ఎంత శక్తిమంతమైనదో కూడా ఇఫీ చాటుతుంది.

చిత్రనిర్మాతలు తమ ప్రతిభను ప్రదర్శించడానికి, మరింత మంది ప్రేక్షకులకు చేరువ కావడానికి, విశిష్టమైన కథలను పంచుకోవడానికి ఇఫీ అవకాశం కల్పిస్తుంది. పోటీలు, ఆకట్టుకునే కార్యక్రమాలు, అవగాహన సదస్సుల ద్వారా ఈ వేడుక ముఖ్యంగా వర్ధమాన చిత్ర నిర్మాతలకు మంచి అవకాశంగా ఉపయోగపడుతుంది. ఇప్పటికే విభిన్నమైన కథలు, శైలీ సాంకేతికతలతో పటిష్టంగా ఉన్న భారత చలనచిత్ర రంగాన్ని.. మన చిత్ర నిర్మాతలను అంతర్జాతీయ మార్కెట్లకు పరిచయం చేయడం ద్వారా ఇఫీ మరింత విస్తరించింది. అంతర్జాతీయ స్థాయి చిత్ర నిర్మాణ నిపుణులను మనకూ పరిచయం చేస్తుంది. ఈ యేటి కార్యక్రమంలో 16 ప్రత్యేక విభాగాల్లో చిత్రాలున్నాయి. హృదయాన్ని ద్రవింపజేసే డ్రామా నుంచి ఉత్కంఠ రేపే డాక్యుమెంటరీ జానర్ వరకూ సినిమాలోని ప్రతీ కోణాన్ని ఈ కార్యక్రమం స్పృశిస్తుంది. ఇఫీ లో జాతీయంగా, అంతర్జాతీయంగా ప్రీమియర్లను ప్రదర్శించే చిత్రాలు ఉత్సాహం నింపుతాయి. సంచలనాత్మక కథలను విడుదలకు ముందే ప్రేక్షకులు ఆస్వాదించడానికి ఇది అవకాశం కల్పిస్తుంది.

సాంస్కృతికంగా, కళాత్మకంగా అసాధారణమైన అనేక చిత్రాలను అంతర్జాతీయ సినిమా విభాగం ఇఫీలో ఒకే వేదికపైకి తెస్తుంది. నిపుణులు ప్రత్యేక శ్రద్ధతో ఎంపిక చేసిన సినిమాలతో ఇది ప్రత్యేకంగా నిలుస్తుంది. ఇఫీలో మరో ప్రీమియర్ విభాగం ఇండియన్ పనోరమా. ఇందులో 25 కథాచిత్రాలు (ఫీచర్ ఫిల్మ్), 20 ఇతర చిత్రాలను ప్రదర్శిస్తారు. 25 కథాచిత్రాల్లో 5 మెయిన్ స్ట్రీమ్ సినిమాలున్నాయి. మొత్తం 384 ఎంట్రీల నుంచి వాటిని ఎంపిక చేశారు. శ్రీ రణదీప్ హూడా రూపొందించిన హిందీ సినిమా 'స్వాతంత్ర్య వీర సావర్కర్' ఇండియన్ పనోరమాలో తొలి చిత్రంగా ఉంది. వాటితోపాటు, 20 ఇతర చిత్రాలను కూడా ప్రదర్శిస్తారు. మొత్తం 262 సినిమాల జాబితా నుంచి వాటిని ఎంపిక చేశారు. సమకాలీన భారతీయ విలువల చిత్రణ, చింతన, ప్రతిఫలనంలో వర్ధమాన, సుపరిచితులైన చిత్ర నిర్మాతల సమర్థతకు ఈ సినిమాలు ఉదాహరణ. హర్ష్ సంగాని దర్శకత్వం వహించిన ఘర్ జైసా కుచ్ (లడాఖీ)తో ఈ విభాగంలో ప్రదర్శన మొదలవుతుంది.

'భారతీయ కథాచిత్ర ఉత్తమ ఆరంభ దర్శకుడు (బెస్ట్ డెబ్యూ డైరెక్టర్ ఆఫ్ ఇండియన్ ఫీచర్ ఫిల్మ్) అనే కొత్త పురస్కారాన్ని ఈ సారి ఇఫీలో ప్రవేశపెట్టారు. భారతీయ సినిమా రంగంలో కొత్త తరానికి దీనిని అందిస్తారు. భారతీయ సాంస్కృతిక, భాషాపరమైన వైవిధ్యానికి ప్రాతినిధ్యం వహించేలా కొత్త దర్శకుల అయిదు తొలి చిత్రాలకు ఈసారి వేడుకలో అవకాశం కల్పించారు. ఈ సినిమాలు నూతన ధోరణులను ప్రదర్శించడంతోపాటు.. విశిష్టమైన కథనాలు ప్రాంతీయ పరిధిని దాటి పెద్దసంఖ్యలో ప్రేక్షకులను చేరుకునేలా అవకాశం కల్పిస్తాయి. లక్ష్మీప్రియా దేవి దర్శకత్వం వహించిన బూంగ్ (మణిపురి), నవజ్యోత్ బండివడేకర్ దర్శకత్వం వహించిన ఘరత్ గణపతి (మరాఠీ), మనోహర.కె దర్శకత్వం వహించిన మిక్కా బన్నడ హక్కి (భిన్నమైన ఈకలున్న పక్షి – కన్నడ), యాట సత్యనారాయణ దర్శకత్వం వహించిన రజాకార్ (హైదరాబాద్ లో హత్యాకాండ – తెలుగు), రాగేశ్ నారాయణన్ దర్శకత్వం వహించిన తనువ్ (చలి – మలయాళం) ఇందుకోసం ఎంపికయ్యాయి. ఇందులో ప్రతీ సినిమా